జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 26 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై

# తీర్పు రిజర్వ్

- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా నిర్వహించిన కేసు
- అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు
- పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది

**అమరావతి**

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరపున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ - మిగతా3లో

# ఏపీలో టెక్నాలజీ పాలన భేష్

- ఆర్టీజీఎస్ సందర్శన అనంతరం బిల్ గేట్స్ వెల్లడి
- డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్
- రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నాం




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు. ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభు త్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ - మిగతా3లో

### డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది

# కీలక పాత్ర

- బిల్ గేట్స్ కితాబు
- బిల్‌గేట్స్‌తో మంత్రుల ప్రత్యేక సమావేశం
- గేట్స్ ఫౌండేషన్ తో ఏపీకి కొత్త దశ-దిశ
- ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యం
- బిల్ గేట్స్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సాధికారతకు ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి... ముందుగా గేట్స్, ఆయన బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి తాను బిల్ గేట్స్‌ను కలిశానని... హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించానని... మైక్రోసాఫ్ట్ రాకతో ఇప్పుడు - మిగతా3లో



## ప్రపంచం భారత్‌కు వస్తోంది

- ఇండియా ఏఐ సమ్మిట్‌పై ప్రధాని మోదీ
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికిన ప్రధాని మోదీ
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించనున్న ప్రధాని
- 'పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు'

### భారత డిజిటల్ విప్లవంలో

# మోదీ, చంద్రబాబు కీలకపాత్రధారులు

- చంద్రబాబుతో ఉంటే బిల్ గేట్స్‌ను కలుస్తారు...
- జగన్‌ను నమ్ముకుంటే గేటు బయటే ఉంటారు
- చంద్రబాబు, జగన్ తీరును పోలుస్తూ రెండు ఫొటోలతో పార్థసారథి సోషల్ మీడియాలో పోస్ట్
- అమరావతిలో చంద్రబాబుతో భేటీ అయిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్
- డిజిటల్ పాలనలో చంద్రబాబు కృషి అమోఘమని బిల్ గేట్స్ ప్రశంస

**అమరావతి**



మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు గారితో ఉంటే బిల్ గేట్స్‌ను కలుస్తారుడ జగన్‌ను నమ్ముకుంటే గేటు బయటే ఉంటారు" అంటూ సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన రెండు ఫొటోలను పోలుస్తూ ఒక పోస్ట్ పెట్టారు. ఒక ఫొటోలో వైసీపీ అధినేత జగన్ తన ఇంటి నుంచి బయటకు వస్తుండగా, పలువురు వైసీపీ నేతలు గేటు బయట వేచి ఉన్న దృశ్యాన్ని మంత్రి పంచుకున్నారు. మరో ఫొటోలో - మిగతా3లో


## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు



- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

- 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు



## పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదని ఆరోపణలు
- పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దు



# సైలెంట్ మోడ్‌లోకి కొట్టు సత్యనారాయణ

**ఏలూరు :** పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సీనియర్ నేత అలకపాన్పు వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంతో..మాజీ డిప్యూటీ సీఎం, కొట్టు సత్యనారాయణ పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోస్ట్ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకూ ప్రజాపక్షంగా గానీ, పార్టీ పరంగా గానీ ఆయన గొంతు వినిపించకపోవడంతో, కొట్టు అలకపాన్పు ఎక్కినట్లు చర్చే జరగుతోంది.వడ్డీ రఘురామ్ నాయుడుకు వైసీపీ అధిష్టానం తాడేపల్లిగూడెం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమించడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అయితే కొట్టు మద్దతు ఇస్తారా, లేదా అన్న డైలమా కొనసాగింది. కానీ క్యాడర్ ఆయన మద్దతు ఉన్నా, లేకున్నా, ముందుకు వెళ్లడం తప్పదంటూ కొత్త రథసారథికి స్వాగతం పలకడం, నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని సక్సెస్ చేయడంతో..కొట్టు డైలమాలో పడిపోయారట.ఈ సమావేశానికి ఇదే తాడేపల్లిగూడెంలో ఉండి కూడా కొట్టు సత్యనారాయణ హాజరుకాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా పార్టీ అధ్యక్షుడితో కలిపి వడ్డీ రఘురామ్ స్వయంగా కొట్టు సత్యనారాయణ నివాసానికి వెళ్లి మరీ, పార్టీ సమావేశానికి రావాలని ఆహ్వానించినా, ఆయన గైర్హాజరు కావడంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండల అధ్యక్షులు కూడా సమావేశానికి రాకపోవడంతో, వారిపై వేటు తప్పదేమోనన్న చర్చ మొదలైంది.తాడేపల్లిగూడెంలో క్యాడర్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారట వడ్డీ రఘురామ్. పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు నుంచి తొలగించిన తర్వాత ఎక్కడా కనపడని కొట్టు సత్యనారాయణ..భీమవరం పర్యటనకు వెళ్లిన వైసీపీ అధినేత



జగన్‌కు స్వాగతం పలికారు. ఆ సమయంలో కొట్టు సత్యనారాయణతో జగన్ కాస్త సీరియస్‌గానే వ్యవహరించినట్లు టాక్. అధిష్టానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని చెప్పినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో, ఆ తర్వాత టీడీపీలో, ఆ తర్వాత వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా కూడా పనిచేసిన కొట్టు సత్యనారాయణ నెక్స్ట్ స్టెప్ ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఓవైపు నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే ఉండటంతో ఆ పార్టీలోకి వెళ్లే ఛాన్స్ లేదంటున్నారు. ఇక టీడీపీలోకి వెళ్ళాలనుకున్నా..కొట్టు సత్యనారాయణను అంత తేలికగా పార్టీలోకి చేర్చుకోరని, పసుపు కండువా కప్పే అవకాశమే ఉండదని ప్రచారం జరుగుతోంది. దీంతో కొట్టు రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందన్న టాక్ వినిపిస్తోంది.తాడేపల్లిగూడెం వైసీపీలో రెండు వర్గాలు ఉండగా..కొట్టు సత్యనారాయణకు వైసీపీ అధిష్టానం చెక్ పెట్టడంతో..ఇక నియోజకవర్గంలో పార్టీ దూకుడుకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని క్యాడర్ హ్యాపీగా ఫీల్ అవుతోందట. గత ఎన్నికలకు ముందే కొట్టును తప్పించి ఉంటే.. తాడేపల్లిగూడెంలో గెలిచే వాళ్లమంటూ పార్టీ పెద్దలకు చెప్పారట పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. దీంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రతాపం చూపించండంటూ, నాయకులకు హితవు పలుకుతున్నారట వైసీపీ ముఖ్యనేతలు. కొత్త రథసారథి వడ్డీ రఘురామ్ అయినా అందర్నీ కలుపుకుని ముందుకెళ్తారో లేదో అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. అలక మీదున్న కొట్టు సత్యనారాయణ యాక్టీవ్ అవుతారా? లేక తనదారి తన చూసుకుంటారా అనేది క్యాడర్‌ను వెంటాడుతున్న ప్రశ్న. కొట్టుకు మద్దతుగా వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన మండల అధ్యక్షులపైనా వేటు వేస్తారా? వాళ్లిద్దరు కూడా వడ్డీ రఘురామ్‌తో కలిసి వస్తారా అనేది చూడాలి. ఇప్పటికైతే కొట్టు పొలిటికల్ ఫ్యూచర్‌లో డైలమాలో పడిందన్న చర్చ అయితే జరుగుతోంది.

# ఎన్నికలకు రెడీ అవుతున్న ఈసీ

**విజయవాడ :** స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఇప్పటినుంచే రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్, మున్సిపాలిటీల గడువు దగ్గర పడుతుంది. దీంతో స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ అవుతోంది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట మున్సిపల్ ఎన్నికలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు మొదలెట్టింది. గత ఏడాది నుంచే ఏర్పాట్లలో బిజీ అయిపోయింది. అయితే జనగణన అడ్డంకిగా ఒకటి ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. దాంతో ఎన్నికలు ఈ ఏడాది ఉండవేమో అని అనుకున్నారు. అయితే 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 దాకా జనగణన ఉంటుందని అధికారులు ప్రకటించారు.స్థానిక ఎన్నికలు ముందుకు వచ్చాయి. యథావిధిగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపించాలని చూస్తున్నారట. మార్చి 9లోగా కార్పోరేషన్లు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చెందిన ఓటర్ల తుది జాబితాను ఫోటోలతో సహా రిలీజ్ చేయాలని ఎన్నికల సంఘం జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఓటర్ల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్న టాక్ వినిపిస్తోంది.టీడీపీ 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించలేదు. అనేక కారణాలతో జాప్యం జరిగింది. చివరికి ఎన్నికల ముందు ఎందుకు అనుకుని వాయిదా వేశారు. అయితే ఈ సారి అధికారంలో కూటమి మాత్రమే లేదు, జనసేన బీజేపీ కూడా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని వారంతా కోరుతున్నారు.ఎన్నికలు జరిగితే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలకు స్థానికంగా పదవులు దక్కుతాయని అంటున్నారు. దాంతో చాలాకాలంగా ఈ ఎన్నికల కోసం అంతా వేచి




చూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు పెట్టి తీరాలన్న భావన కూటమి పెద్దల్లో వ్యక్తం అవుతోందట. అయితే ముందుగా కార్పోరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలు పెట్టి..ఆ తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో సర్కార్ ఉందంటున్నారు. ఆ నిర్ణయం వెనక కూటమి పెద్దల వ్యూహం ఉందని కూడా చర్చ జరుగుతోంది.పట్టణాలలో మొదటి నుంచి వైసీపీకి కొంత బలం తక్కువగా ఉంటుంది. పైగా కూటమి పార్టీలకు అనుకూలంగా ఓటర్లు ఉంటారని అంటుంటారు. దాంతో పట్టణాల నుంచే పల్లెల వైపుగా స్థానిక ఎన్నికల యుద్ధాన్ని తీసుకెళ్లాలని కూటమి పెద్దలు ఆలోచన చేస్తున్నారట. కూటమి పటిష్టంగా ఉంది. పైగా విద్యావంతులు తటస్థులు ఇలా విభిన్న వర్గాలు పట్టణాల్లో తమకు అనుకూలంగా ఉంటారని భావిస్తున్నారట. అయితే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు పెడితే వైసీపీకి అసలైన రాజకీయ యుద్ధంగానే ఉంటుందని అంటున్నారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా వస్తే వారిని తట్టుకుని నిలవాల్సిన అవసరం వైసీపీకి ఎంతైనా ఉంది. వైసీపీ ధీటైన వ్యూహాలను రచించి..బలమైన అభ్యర్థులను బరిలోకి నిలబెట్టకపోతే ఇబ్బంది తప్పదన్న చర్చ జరుగుతోందట. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే..స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకే అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. అయినా సరే తమ ఉనికి కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత విపక్షంపైన ఉంటుంది. ఎంతో కొంత తమ సత్తా చాటి తమ బలం పెంచుకోవాల్సి ఉంటుంది. కూటమితో అమీతుమీ తేల్చుకునేందుకు వైసీపీ సై అంటుందో లేక ఎన్నికలను లైట్ తీసుకుంటుందో వేచి చూడాలి.

# పోటీ చేయాలంటున్న కేడర్...

**నెల్లూరు :** తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షాల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టి పోటీనిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, అనేక మున్సిపాలిటీలు , వార్డుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. రాజకీయాల్లో అధికారం కోల్పోయిన వెంటనే చేతులెత్తేయకుండా, ఉనికిని చాటుకోవడంలో బీఆర్ఎస్ విజయవంతమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 730కి పైగా వార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి, మరో 30 చోట్ల అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కేటీఆర్ , హరీష్ రావు వంటి నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ క్యాడర్‌ను ఉత్తేజపరచడం పార్టీకి ప్లస్ పాయింట్ అయింది. అధికార పక్షం ప్రలోభాలను ఒత్తిళ్లను తట్టుకుని బీఆర్ఎస్ నిలబడటం చూస్తుంటే, ఆ పార్టీ ఇంకా తన పట్టును పూర్తిగా కోల్పోలేదని అర్థమవుతోంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. వచ్చే నెలలో సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ స్థాయి సన్నాహాలు కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అనేక మంది కీలక నేతలు పార్టీని వీడటం , మౌనంగా ఉండిపోవడం జగన్



మోహన్ రెడ్డికి అతిపెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు.. ఎన్నికలను బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ, ఇప్పుడు స్థానిక పోరుకు కూడా దూరంగా ఉంటే అది ఆత్మహత్య సదృశమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వైసీపీ కూడా బీఆర్ఎస్ నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ఎన్నికల నుంచి తప్పుకోవడం వల్ల ప్రత్యర్థులకు ఏకగ్రీవ విజయాలను కట్టబెట్టినట్లవుతుంది. మిగిలి ఉన్న కేడర్ కూడా ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు స్థానిక ఎన్నికల బాధ్యతను తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోలేమనే భయం కొందరిలో ఉంటే, భవిష్యత్తుపై నమ్మకం లేక మరికొందరు మౌనంగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలబడి, చట్టపరమైన , రాజకీయ పోరాటాలు చేస్తోంది. ఈ విధమైన ధైర్యం వైసీపీ అధినాయకత్వం ప్రదర్శించకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ మరింత బలహీనపడే ప్రమాదం ఉందిప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి పునాదుల వంటివి. అక్కడ బలపడితేనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు దారులు సుగమం అవుతాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ సత్యాన్ని గ్రహించి పోరాడుతోంది. వైసీపీ కూడా బహిష్కరణలు, ఆరోపణలకే పరిమితం కాకుండా, తమకున్న 40 శాతం ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే ఎన్నికల బరిలో నిలవక తప్పదన్న అంచనా

## ఏపీలో టెక్నాలజీ పాలన భేష్

-మొదటిపేజీ తరువాయి

పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ... దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్సు, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్ర

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలబడిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తాను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీలో వనరులకు లోటు లేదని, సంపద సృష్టి జరగాల్సి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్నినెంబర్‌వన్ చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్...డిజిటల్ విప్లవానికి భారత్‌లో బలమైన పునాదులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. తాను మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని ఆనాడే గ్రహించినట్టు వెల్లడించారు. ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత దగ్గరగా ఉన్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నది తన ఆశయమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సరైన రీతిలో... తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏఐ-టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పిన బిల్ గేట్స్, వ్యవసాయం రంగం చాలా ముఖ్యమైనదిగా అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం...టెక్నాలజీని రైతులకు అందించేందుకు... ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేస్తూ కృషి చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఇంతలా వినియోగంచడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం మంచి పరిణామమని చెప్పారు. విపత్తుల నిర్వహణ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలు వేసి... ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని సమావేశంలో బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు. స్వర్ణాంధ్ర-2047 నాటికి ముఖ్య లక్ష్యాలు నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 'ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా తీర్చిదిద్దడం, తలసరి ఆదాయం ప్రస్తుతం 3,400 డాలర్లు ఉండగా 2047 నాటికి దీనిని 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులు 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు పెంచడం, నిరుద్యోగితను 4.1 శాతం నుంచి 2 శాతం కన్నా తగ్గించడం, మహిళా కార్మికుల సంఖ్యను 45.8 శాతం 80 శాతానికి పెంచడం, ప్రస్తుతం 72 శాతంగా ఉన్న అక్షరాస్యతను 100 శాతానికి తీసుకువెళ్లడం, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండేలా చూడటం, సగటు ఆయుర్ధాయం 85 ఏళ్లు, ఎంఎంఆర్ ప్రతీ లక్ష జననాలకు 5, ఐఎంఆర్ ప్రతీ వెయ్యి జననాలకు 2 కన్నా తగ్గించగలగడం, గర్భిణులలో రక్తహీనత సమస్య, వైద్యంపై వ్యక్తిగత ఖర్చు 5 శాతానికి తగ్గించడమే లక్ష్యం'గా సీఎం చెప్పారు.

**సీనియర్ ఐఏఎస్ అధికారి బాబు ఏ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా... ఏఐ**

రాకతో ఉద్యోగాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వారం ఢిల్లీలో జరుగుతున్న

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కూడా ఏఐ వల్ల వచ్చే అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి ప్రపంచంలోని ఏఐ నిపుణులంతా చర్చిస్తారని గేట్స్ వివరించారు.ఖ

## భారత డిజిటల్ విప్లవంలో మోదీ, చంద్రబాబు కీలకపాత్రధారులు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో పాటు తాను, ఇతర మంత్రులు కలిసి ఉన్న చిత్రాన్ని జతచేశారు. ఈ రెండు చిత్రాలను పోలుస్తూ ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు మంత్రి పార్థసారథి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ, భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంలో చంద్రబాబు చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కీలక సమావేశం జరిగిన నేపథ్యంలోనే మంత్రి పార్థసారథి చేసిన పోస్ట్ రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

-మొదటిపేజీ తరువాయి



మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరపున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## గుండు మల్లేశ్వర స్వామి దర్శించుకున్న మాజీఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




**కోవెలకుంట్ల (బనగానపల్లె)(ప్రజా జ్యోతి పిబ్రవరి =16 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె నియోజకవర్గం లోనికొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామ సమీపంలో గల గుండు మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారు, ఆవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు,మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి గారు పాల్గొన్నారు అనంతరంరాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలను ప్రారంభించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, మొలక రాజారెడ్డి,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,అంబటి రవికుమార్ రెడ్డి,మూల ఈశ్వర్ రెడ్డి,రామ సుబ్బయ్య,ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి,కామిని తిమ్మారెడ్డి,సోమశేఖర్ రెడ్డి,ఓబులేసు యాదవ్,వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు

## విద్యుత్ శాఖ డి.ఈ,ఏ.డి.ఈ పై దుష్ప్రచారాన్ని ఖండిస్తూ సిఐటియుజ అనుబంధళ యుఈఈయు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన




**గుంతకల్లు ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఈ.ఆర్.ఓ.ఏ.ఏ.ఓ గుత్తి విద్యుత్ శాఖ డి.ఈ, ఏ.డి.ఈ పై దుష్ప్రచారాన్ని ఖండిస్తూ సోమవారం సిఐటియు అనుబంధ యుఈఈయు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాల యం వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా విద్యుత్ యుఈఉయు యూనియన్ నాయకులు ఎస్కేమ్ భాష మాట్లాడుతూ గుత్తి డివిజన్ విద్యుత్ డి.ఈ,ఏ.డి.ఈ ని అనవసరంగా విమర్శించడం సరికాదని ఇలాంటి పద్ధతు మానుకోవాలని యుఈఈయు యూనియన్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం. మీటర్ రీడర్స్ సమ్మె సందర్భంగా ఏడీఏ సొంత నిధులతో కరెంట్ మిషన్లు ఇప్పించి బిల్లులు సకాలంలో కొట్టాలని తన కర్తవ్యం ఎంతో ప్రతిష్టాత్మంగా చేయడం జరిగింది. గుంటకల్ ఏడీఈ, వచ్చినప్పుడు నుండి చాలా సమస్యలు పరిష్కరించ డం జరిగింది, వారిపై అనుచిత వాక్యాలు చేయడం మంచి పద్ధ తి కాదు, ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సకాలం లో బిల్లులు అందరికీ అందిం చామంటే డిఈ, ఏ డిఈ సహకారంతోనే ఇది గుర్తించండి. మీటర్ రీడర్ సమస్యలు గాని పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి


-11 సంఖ్య గల ఐడి కార్డు ఉంటేనే ప్రభుత్వ పథకాలు



**ఎమ్మిగనూరు (ప్రజా జ్యోతి )19 :** గుడికల్ గ్రామంలో సూపర్ చెక్ రికార్డ్స్ ఈ రబీ సీజన్లో రైతులు పంటలు వేశారా లేదా అనేది వ్యవసాయ సంచాలకులు శివశంకర్ పరిశీలించడం జరిగినది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సూపర్ చెక్ రికార్డ్స్ లో బాగంగా మొక్కజొన్న వేరుశనగ పంటలను పరిశీలించడం అయినది, ఎమ్మిగనూరు మండలంలో దాదాపు 2758 రైతులు పీఎం కిసాన్ పథకం తీసుకుంటూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు, కావున ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే నెక్ట్స్ ఇన్స్టాల్మెంట్ అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు రాబోయే రోజుల్లో వచ్చే ఖరీఫ్ సీజన్ యూరియా మరియు ఎరువులు ఇవ్వబడతాయి, రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు, యూరియా, ఎరువులు కూడా ఇవ్వబడవు. ఈ విశిష్ట సంఖ్య గల ఐడి కార్డు లేకపోతే రైతులకు ప్రభుత్వ పథకాలు ఏమి వర్తించవు కావున మన మండలంలో ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు వెంటనే మీ సమీప రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి కచ్చితంగా ఈనెల 28వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ హిమబిందు మరియు పొలం గల రైతులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల: పార్కులో మౌలిక వసతులు కల్పించాలి

- సామాజిక కార్యకర్త పఠాన్ మున్నా డిమాండ్.



**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 16( ప్రజా జ్యోతి (ప్రతినిధి) :**పోరుమామిళ్ల పట్టణంలోని బంగ్లా ప్రాంతంలో ఉన్న పార్కును అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సామాజిక కార్యకర్త పఠాన్ మున్నా డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పార్కు నిర్వహణ కరువై నిరుపయోగంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన గ్రామ సర్పంచ్ యనుమల సుధాకర్ నాయుడును కలిసి, పార్కు దుస్థితిపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పఠాన్ మున్నా మాట్లాడుతూ.. పార్కులో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని, చిన్నారుల కోసం ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రధాన డిమాండ్లు పరిశుభ్రత పార్కులో పెరిగిన పిచ్చిమొక్కలు, కంప చెట్లను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేయాలి.ఆట వస్తువులు చిన్నారులు ఆడుకోవడానికి అవసరమైన స్లైడ్స్, ఊయలలు వంటి పరికరాలను ఏర్పాటు చేయాలి.మౌలిక వసతులు: పార్కుకు వచ్చే సందర్శకుల కోసం కనీస సౌకర్యాలు కల్పించాలి.పార్క్ పునరుద్ధరణ ద్వారా స్థానిక ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై సర్పంచ్ సానుకూలంగా స్పందించాలని కోరారు.


# బడ్జెట్ కేటాయింపులో దివ్యాంగులకు అన్యాయం

**కోవెలకుంట్ల( ప్రజా జ్యోతి పిబ్రవరి =16 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :**కోవెలకుంట్ల మండలంలో జూవీ పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల నాయకులు సోమవారం విలేఖరుల తో మాట్లాడుతూ 2026 27 వార్షిక బడ్జెట్లో దివ్యాంగులకు పూర్తిగా అన్యాయం జరిగింది. అదేవిధంగా దివ్యాంగుల దివ్యాంగుల ఇళ్ల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు త్రీ వీలర్ స్కూటీల విషయంలో దివ్యాంగులకు పూర్తిగా అన్యాయం జరిగిందని దివ్యాంగులు ఇంతా బయట ప్రశ్నించకుడిని ప్రభుత్వం పై మండిపడుతున్నారు దివ్యాంగులకు 50 కోట్లు సంవత్సరానికి ఖర్చు చేయడం లేదు ఎంత ఖర్చు చేసిందో కూడా లెక్కల్లో చెప్పడం లేదు అదేవిధంగా దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టు మాసి ముప్పై ఒకట్లుగా భర్తీ చేయాల్సిన ప్రభుత్వము ఒక దివ్యంగునికి కూడా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఒక్క కాళ్ళు లెటర్ కూడా రావడం లేదు అంటే దివ్యాంగులపై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని అర్థమైందిసమస్యలపై కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి అసెంబ్లీలో దివ్యాంగుల సమస్యలపై ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉంది ఒక ఫ్రీ బస్సు విషయంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న అది ఎప్పటినుంచి అమలు చేయాలి అనే నిర్ణయానికి కూటమి ప్రభుత్వం రావకపోవడం ఆశ్చర్యకరముది వ్యాంగుల ఇళ్ల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు త్రీ వీలర్ స్కూటీల విషయంలో దివ్యాంగులకు పూర్తిగా అన్యాయం జరిగిందని దివ్యాంగులు ఇంతా బయట ప్రశ్నించకుడిని ప్రభుత్వం పై మండిపడుతున్నారు దివ్యాంగులకు 50 కోట్లు సంవత్సరానికి ఖర్చు చేయడం లేదు ఎంత ఖర్చు చేసిందో కూడా లెక్కల్లో చెప్పడం లేదు అదేవిధంగా దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టు మాసి ముప్పై ఒకట్లుగా భర్తీ చేయాల్సిన ప్రభుత్వము ఒక దివ్యంగునికి కూడా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఒక్క కాళ్ళు లెటర్ కూడా రావడం లేదు అంటే దివ్యాంగులపై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని అర్థమైంది



# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి ( పిబ్రవరి =16 )( యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో వెలసినశ్రీ శ్రీ శ్రీ పార్వతీ పరమేశ్వరుల స్వామివారి దేవస్థానము నందు శ్రీ శశీగారెడ్డి గారి రామనాథరెడ్డిగారి దంపతులు, సింగారెడ్డి గారి రవి దంపతుల చేతుల మీదుగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం జరుపుటకు తంబర్ల భాస్కరయ్య, తంబర్ల మహేశ్వరయ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ రాత్రి 12 6 నిమిషముల నుండి ఏకవీర రుద్రాభిషేకం, అభిషేక పూజలు అనంతరం మంగళ వాయిద్యాలు శివపార్వతుల అబక్తుల మధ్యకళ్యాణం జరిపించారు తదనంతరం పూజారి తంబల్ల భాస్కరయ్య మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు పరమశివుడు పరమ లింగముగా ఆవర్భవించిన రాత్రి అన్నారు అందుకే ఈ రోజు రాత్రిని మహాశివరాత్రి గా జరుపుకుంటున్నాము అని అన్నారు. ఈ జగత్ శృ ష్టిలో మొదటి కళ్యాణం శివపార్వతులదే అని అందుకే శివపార్వతులు ఆదిదంపతులు అయ్యారు అని అన్నారు. శివపార్వతి కళ్యాణంలో వాడిన తలంబ్రాలను చాలా విశిష్టత కలిగినవి అని వాటిని భక్తులు తమ నివాసము నందు భద్రపరుచుకొనినచో వారికి అష్టైశ్వర్యాలు, సకల సుఖాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని అక్కడికి వచ్చిన భక్తులకు పంచడం జరిగినది.




అనంతరం పల్లకిలో శివపార్వతులను కంపమల్ల పురవీధుల గుండా మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో ఆ సేశా జన సమూహంతో ఊరేగించారు అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సింగారెడ్డి గారి రామనాథరెడ్డి, సింగారెడ్డి గారి రవి రెడ్డి సింగారెడ్డి గారి ప్రతాపరెడ్డి బంక్కశీను కట్టుబడి చైతన్య, శివ, ఆసా న్ మాశాల నాగయ్య ఉపాధ్యాయ డు ల క్ష్మయ్య నరసయ్య కుమ్మరి వెంకటసుబ్బయ్య చాకలి అన్నయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కడప నగరపాలక సంస్థ కమీషనర్ పర్యటన



**కడప ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16 :** కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న సౌత్ జోన్ పరిధిలో పర్యటించారు.ఈ సందర్భంగా లక్ష్మి నగర్ వద్ద నిర్మాణం పూర్తైన టీ ఐ డి సి ఓ హౌసింగ్ బిల్డింగ్స్ ను కమీషనర్ పరిశీలించారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్న ఈ గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, రహదారులు, ఎస్ టి పి ప్లాంట్ పనులు సక్రమంగా ఉండేలా చూడాలని, అలాగే పరిసరాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రతను కాపాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిన్నచిన్న మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ విజిట్లో టీ ఐ డి సి ఓ ఈ ఈ డి వై ఈ ఈ ఎస్ ఏఈఎస్ కార్పొరేషన్ సిబ్బంది, ఎ డి (హార్టికల్చర్) తదితరులు పాల్గొన్నారు.అనంతరం కమీషనర్ జెడ్ పి కార్యాలయం సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించారు. అక్కడ ప్రజలకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## రంపచోడవరం మాజీ శాసన సభ్యురాలు,రత్నబాయి గారి భౌతిక ఖయానికి ఘనమైన నివాళులర్పించిన మారేడుమిల్లి మండల కూటమి ప్రభుత్వ నాయకులు



**ఫిబ్రవరి 16: ప్రజా జ్యోతి రిపోర్టర్:** బి లోకేష్..పోలవరం జిల్లారంపచోడవరంది. 16.02.2026 ఈరోజు రంపచోడవరం నందు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్సీ,మాజీ శాసన శాసన సభ సభ్యురాలు టి.రత్నాభాయ్ గారు మరణించారు. ఈ వార్త తెలుసుకొని కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు రంపచోడవరం నియోజకవర్గ వారి స్వగృహానికి వెళ్లి భౌతిక ఖయాని సందర్శించి మారేడుమిల్లి మండల ప్రెసిడెంట్ గురుకు శేష్ కుమార్ అలాగే జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ మల్ల దుర్గాప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ సుభాని పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ సుభాని గురుకు శేష్ కుమార్ మల్ల దుర్గాప్రసాద్ మాజీ జడ్పిటిసి మల్ల నాగమణి మాట్లాడుతూ రత్నాబాయి గారు లేని లోటుప్రజలకు తీరని లోటు అని ఏజెన్సీ ప్రజల సంక్షేమం కోసం వారు పాటు పడ్డారని వారు వివిధ హోదాలో ఏజెన్సీకి అందించిన సేవలు మరువలేనివని తెలియజేయడం జరిగింది.


## కడప నగరపాలక సంస్థ -- ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక



**కడప ప్రజజ్యోతి ఫిబ్రవరి 16 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం (16-02-2026) నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఏ విభాగానికి సంబంధించిన సమస్యలైనా తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ మరియు రోడ్లకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చాయని, వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం అందిస్తామని ఆయన తెలిపారు.అలాగే, కొత్త పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తుల విషయమై ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడిన వెంటనే అప్లికేషన్లు స్వీకరించి అర్హులకు పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఅదనపు కమిషనర్ రాకేష్,ఎస్.ఈ చెన్నకేశవ రెడ్డి,డెప్యూటీ కమిషనర్ రాంబాబు,సిటీ ప్లానర్ శైలజ,హెల్త్ ఆఫీసర్ రమేష్తో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బివి

పేదలకు ఆర్థిక భరోసా అందిస్తున్న కూటమి ప్రభుత్వం



**ఎమ్మిగనూరు (ప్రజా జ్యోతి ):** మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, గత 18 నెలల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 201 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1.69 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించబడినట్లు తెలిపారు. ఇంకా మరిన్ని అర్హులైన వారికి సహాయం అందించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆసుపత్రి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని, పేద ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ చర్యగా ప్రభుత్వం దీనిని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ నాయకులు, స్థానిక నాయకులు, నందవరం కన్వీనర్ కాసిం వల్లి, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం, ఉటుకూరులో పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణా కార్యక్రమం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16 :** "డా. కే. అంకయ్య కుమార్కృషి విజ్ఞాన కేంద్రం, ఉటుకూరు ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం33 అంశంపై రైతులు, మహిళా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. కే. అంకయ్య కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కెవికె ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం వాటిని ఆసక్తితో ఆచరణలో పెట్టాలని సూచించారు. పెరటి కోళ్ల పెంపకం కుటుంబ ఆహార భద్రతకు33 తోడ్పడడమే కాకుం డా అదనపు ఆదాయ వనరుగా కూడా ఉపయోగ'పడుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా పశు విజ్ఞాన శాస్త్రవేత్త డా. సురేష్ కుమార్ రెడ్డి పెరటి కోళ్లలో వచ్చే ప్రధాన వ్యాధులు, వాటి నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యతతో పాటు సమర్థవంతమైన యాజమాన్య పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. మహిళా రైతులు కోళ్ల పెంపకాన్ని ఒక స్థిరమైన ఉపాధి మార్గంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అలాగే పశు విజ్ఞాన శాస్త్రవేత్త డా. శివ ప్రసాద్ కోళ్ల పెంపకంలో మార్కెటింగ్ విధానాలు, తక్కువ ఖర్చుతో దాణా తయారీ పద్ధతులపై వివరించారు. డిపిఎం, డిఆర్డిఏ నుండి డా. నాగరాజు పెరటి కోళ్ల పెంపకంలో పాటించవలసిన మెలకువలను రైతులతో పంచుకున్నారు. పశు వైద్యులు డా. శివరామి రెడ్డి కోళ్లలో సంక్రమించే రోగాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ప్రశాంతి, డా. శిల్పకళ, డా. సాయి మహేశ్వరీ, డా. మహేష్ బాబు, డా. మానస పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన వదువరులను హాశీర్వదించి మాజీ ఏమ్మేల్యే

కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల (బనగానపల్లె )( ప్రజా జ్యోతి పిబ్రవరి )( యస్.భాస్కర్.రిపోర్టర్ ) :** బనగానపల్లె పట్టణం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లి పట్టణం ఖాజీవాడ కాలనీకి చెందిన గౌండ వలి కుమారుడు వలిమా విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, ఆవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి గారు, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి గారు, అంబటి రవికుమార్ రెడ్డి గారు వై సీ పీ నాయకులు పాల్గొన్నారు

## ముత్తలూరు మలుపు వద్ద కారు బోల్తా.

ఒకరికి తీవ్ర గాయాలు




**రుద్రవరం ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** . రుద్రవరం మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని మలుపు దగ్గర కారుబోల్తా పడటంతో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు సోమవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో అహోబిలం వైపు నుండి వస్తున్న కారు ముత్తలూరు టర్నింగ్ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఒక్కసారిగా అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది అన్నారు. ఈ ప్రమాదంలో కారుడ్రైవర్ కి గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. ,నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. అహోబిలం బ్రహ్మోత్సావాలు ప్రారంభం అవుతున్న వేల భక్తులు వేలాదిగా తరలివస్తారని వాహనాలకు రోడ్డు మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## పంట కోత ప్రయోగం



**రుద్రవరం ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని చిలకలూరు గ్రామంలో పంట ప్రయోగం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి సుమతిఆధ్వర్యంలో శనగ పంటలో 5ఐ5 మీటర్లు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతు చిలకలూరు గ్రామం లో గోపాల్ రెడ్డి పొలం లో 5ఐ5 మీటర్ల వ్యాసార్థం లో పంట కోత ప్రయోగం చేయగా 3.150 కెజిలు రావడం జరిగిందని తెలిపారు .ఈ లెక్కన ఒక ఎకరాకు సరాసరి 5 నుండి 6 క్వింటల్లా దిగుబడి వస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మానస లింగేశ్వర స్వామికి పూజలు.



రుద్రవరం మండలంలోని వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువైన మానస లింగేశ్వర స్వామికి ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా సోమవారంమానస లింగేశ్వర స్వామి కి మహాశివరాత్రి సందర్భంగా. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో. స్వామి వార్లకు కళ్యాణం. మరియు అభిషేకశీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం సోదరులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు (ప్రజా జ్యోతి )9 :** మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ముస్లిం సమాజ ప్రతినిధులు, మసీదు కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి రంజాన్ మాసం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష నిర్వహించే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రధానంగా:-

మసీదుల పరిసరాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం
ప్రార్థన సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడడం
చట్టం మరియు శాంతి భద్రతల పరిరక్షణ
తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన
రాత్రి సమయంలో అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మసీదు కమిటీ సభ్యులు, స్థానిక మైనారిటీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు అందిస్తున్న ఉచిత గ్యాస్ గడువు పెంచాలి.

తెలుగుదేశం పార్టీ ఎగువ శోభ గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్యామ్ విజ్ఞప్తి.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 16.** ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల గిరిజన మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ గడువు మరికొన్ని రోజులు పెంచాలని ఎగువ శోభ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ విజ్ఞప్తి చేశారు. ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం కొంతమంది మహిళలకు తెలియకపోవడంతో సమయానికి దరఖాస్తులు చేసుకోలేకపోయారని గిరిజన మహిళల విజ్ఞప్తిని గమనించి సంబంధిత అధికారులు శాఖపరమైన చర్యలు చేపట్టి గడువు తేదీ పెంచాలని శ్యామ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో అనేకమంది మహిళా కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు లేవని అధికారులు చొరవ చూపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని ఆయన కోరారు.


## కూనవరం మొగ తవ్వాలని మత్స్యకారులు మహాధర్నా

అక్రమ చెరువులను ధ్వంసం చేయాలని పిలుపు




**కాట్రేనికోన, ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలో సముద్ర తీర మత్స్యకార గ్రామాలు ఎక్కువగా ఉంటాయి. వీరిలో ఎక్కువ శాతం పఱ్ర భూమిలో ఉండే చేపలను వేటాడి జీవనం కొనసాగిస్తూ ఉంటారు. గత నాలుగేళ్లుగా కూనవరం స్ట్రెయిట్ కట్ మూసుకుపోయింది. దీంతో సముద్ర జలాలు పరలోకే రావడం లేదు. దీంతో పఱ్ర ఎండిపోయింది. మత్స్యకారులకు చేపల వేట కు బ్రేక్ పడింది. వీరంతా వలస బాట పట్టారు. దీంతో సోమవారం మూసుకుపోయిన మొగ వద్ద మహాధర్నా నిర్వహించారు. సుమారు 3,000 మంది మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ పెద్దలతో పాటు మహిళలు, పిల్లలు కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు. మొగ తవ్వాలంటూ నినాదాలు చేశారు. అనంతరం మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీచైర్మన్ నాగిడి నాగేశ్వరరావు ఆందోళన కార్లను ఉద్దేశించి మాట్లాడారు. మొగ మూసుకుపోవటం వల్ల చిర్రయానం, గచ్చకాయలు పోర, పల్లం, నీళ్లరేవు, గెద్దనపల్లి, తదితర గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపల వేట లేక ఆర్థికంగా చితకు పోతున్నారని, సుమారు 2300ఎకరాలు కలిగిన పఱ్ర భూమి ఆక్రమణలకు గురైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పఱ్ర భూములో అక్రమ రొయ్యల చెరువులను గుర్తించి ధ్వంసం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మొగ మూసుకుపోకుండా ప్రభుత్వం శాశ్వత ప్రణాళికరూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు



ప్రభుత్వ వేడుకగా ప్రకటించాలని బలిజ సంఘం డిమాండ్

**ప్రజాజ్యోతి -?ప్యాపిలి:** శ్రీకృష్ణదేవరాయలు తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడని, ఆయనను తాము ఆరాధ్య దైవంగా భావిస్తామని ఆలా సురేష్,గండికోట రమేష్, చిన్ని కృష్ణ, వీరాపురం రాము, కిషోర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కళలు, సాహిత్యం మరియు ధర్మ పరిరక్షణలో రాయలవారు చేసిన కృషి అజరామరమని కొనియాడారు. సముదాయం వారు ఆయనను దైవ సమానంగా చూస్తారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి విన్నపంతెలుగు భాషకు, సంస్కృతికి రాయలవారు చేసిన సేవలను గుర్తించి, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వమే అధికారిక వేడుకలను నిర్వహించాలని, తద్వారా భావి తరాలకు రాయలవారి గొప్పతనాన్ని చాటిచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఆకుల శ్రీరాములు, పగడాల కృష్ణయ్య, సురేష్ బాబు, సంజీవ, రాము, సురేష్, శ్రీనివాసులు, హరి,రామకృష్ణ,సోము పాల్గొన్నారు.

# ఏపీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లో మరియు సరుకుల పంపిణీ



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో ఏపీ. జర్నలిస్టు యూనియన్ (ఏపీజేయు) ఆధ్వర్యంలో సోమవారం పేదలకు దుప్పట్లను నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ప్యాపిలి ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్రాంత కోర్టు ఉద్యోగి, స్వర్గీయ ప్యాపిలి మద్దిలేటి స్వామి 8 వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఅపస్మా సంఘం డివిజన్ ప్రెసిడెంట్ అమీర్ భాష హాజరై మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి నడుమ వారధిగా ఉండే జర్నలిస్టులు ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం నిజంగా ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. జర్నలిస్టులు చేసే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సీనియర్ జర్నలిస్ట్ అక్షింతల శ్రీనివాసులు , ఏపీజేయు జిల్లా కార్యదర్శి ప్యాపిలి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు ముల్లా ఖాదర్ బాషా, రాజా, శ్యాం కుమార్, దీ10 శేఖర్, ఓబుల్ కిరణ్, దూరదర్శన్ భాష, రమణ, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ సమావేశం



**ఎటపాక, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో సోమవారం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గ్రామంలోని వివిధ స్థానిక సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో చర్చించారు.సమావేశానికి సిపిఎం జిల్లా నాయకులు మర్లపాటి నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో తాగునీరు, రహదారులు, విద్యుత్ సరఫరా, పింఛన్లు వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అవసరమైతే ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు.సిపిఎం మండల కమిటీ సభ్యులు పూణే వెంకట్రావు, సవలం రాము మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పటేల్ కొండ్రు చిట్టిబాబు, కణితి తిరుపతి, నరసయ్య, వీరభద్రం, వెంకటేష్ తదితరులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రేషన్ పంపిణి



**బద్వేలు స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఫాతిమా మజీద్ ఆవరణంలో సుమారు 320 మందికి పైగా పేద ముస్లిం లకు ఉచిత రేషన్ పంపిణి చేశారు. రేషన్ పంపిణిలో భాగంగా ఒక్కో వ్యక్తికి 23 కిలోల సన్న బియ్యం, ఉప్పు, పప్పు, పిండి, మంచినూనె తదితర వంటసరుకులను అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతు జమాయితే ఇస్లామ్ మాస్క్ ఆద్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. భవిష్యత్ లొ పేదలకు మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అధ్యక్ష కార్యదర్శులు అల్లాబక్ష్, సరిటాల మౌలాలి మాట్లాడుతు తమవలె తమ ఇరుగు పొరుగు వారి కష్ట సుఖాల్లో పాలుపంచు కోవాలన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ వారు సెలవిచ్చినట్లుగా పేద ముస్లిం కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని పెద్ద ఎత్తున రేషన్ పంపిణి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భవిష్యత్ లో జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు మాబాష,కమిటి సభ్యులు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ రూల్ పాటించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు




**తాళ్లపూడి, ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో సమయపాలన మరియు పని ఒత్తిడి ప్రయారిటీ లేని పనులను టైం తో సంబంధం లేకుండా పై అధికారులు వీఆర్వోలను సర్వేయర్లను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సిసిఎల్ఏ కి గతంలో లేఖ ను అందజేసిన దానిపై ఎటువంటి స్పందన రాకపోవడంతో ఫిబ్రవరి 19 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా తాళ్లపూడి తాసిల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు,వీఆర్ఏలు అందరూ కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వరకు విధులకు హాజరయ్యే విధంగా వర్క్ రూల్ ను పాటించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు

# పట్టిసీమలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతుల ప్రత్యేక పూజలు.

### రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.

**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి 16.. (ప్రజాజ్యోతి ) :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టిసీమలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీరేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా (సాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు దర్శించుకున్నారు.

**ఘన స్వాగతం – ప్రత్యేక అభిషేకాలు. :** కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జగదీశ్వరి దంపతులు స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఈవో సిహెచ్ లక్ష్మి వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి,





సాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

**ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక :** ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ...మహా శివరాత్రి పర్వదినం ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొ న్నారు. భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికి ఆ పరమశివుని అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధి ల్లాలని స్వామి వారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జేష్ఠ రామకృష్ణ, పట్టిసీమ నాయకులు మాదేపల్లి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ, హరి పాల్గొన్నారు. అలాగే జనసేన నాయకులు లోవిశెట్టి వీరబాబు, నంగినిడి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మాదేపల్లి అచ్చన్న దొర, రామానుజపురం గ్రామ కమిటీ అధ్యక్షులు యర్రమళ్ళ రాజు తమ బృందంతో హాజరయ్యారు.ప్రభుత్వ అధికారుల పరంగా కొయ్యలగూడెం ఎమ్మార్వో నల్లిమిల్లి నాగరాజు, వీఆర్వో సుబ్బారావుతో పాటు స్థానిక నాయకులు మీడియం కన్నపరాజు దొర, పోతరాజు నరేష్ చౌదరి తదితరులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏలేశ్వరం తహశీల్దార్ కార్యాలయం వద్ద పని భారం తగ్గించాలంటూ వీఆర్వోలు,వీఆర్ఏలు,సర్వేయర్లు నిరసన

**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం తహశీల్దార్కార్యాలయం వద్ద అమరావతి జేఏసి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర వీఆర్వోలు విఆర్ఏలు, సర్వే యర్లు, రెవెన్యూ సిబ్బంది జేఏసి సభ్యులైన అవసరాల కిషోర్,కొట్టేటి సత్యారావు,వాసు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వీఆర్వోల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలుచేశారు.వీఆర్వోల సర్వేయర్ల,వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా వీఆర్వో అవసరాల కిషోర్ మాట్లాడుతూ వీఆర్వో, వీఆర్ఏ,సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్లకు డిడిఓగా స్థానిక ఎమ్మార్వోని నియమించాలని కోరారు.పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు.మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు.పనికి మేము వ్యతిరేకం కాదని,మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు.అమరావతిజాయింట్ కమిటీ పిలుపుమేరకు నేడు,రేపు, ఎల్లుండి ఈ నిరసన కార్యక్రమం జరుగుతుంద న్నారు.మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎంతో మంది పని భారంతో బలై పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవసరాల కిషోర్,అధ్యక్షులు కొట్టేటి సత్యారావు,సెక్రటరీ రొంగల శ్రీను,డివిజన్ ఈసి సభ్యులు మద్దిల వాసు,కాసాని అనిల్,అప్పికొండ వరప్రసాద్,వీఆర్వోలు చీకట్ల నాగేశ్వరరావు మణికంఠ,బాలరాజు, భారతి,లక్ష్మణ రావు,రమణ,సూర్యప్రకాష్,లక్ష్మణ్ ,షేక్ దాదా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతుల మీదుగా సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి

### --ఉలిసి అయిరాజ్ అభ్యర్థనతో పితాని నల్లబ్బాయికి సీఎంఆర్ఆఫ్ చెక్కు అందచేసిన ఎంపీ

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ పార్లమెంట్ పరిధిలోని 7 మంది లబ్ధిదారులకు మొత్తం దాదాపు రూ.4 లక్షల విలువైన చెక్కులను కాకినాడలో ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజక వర్గం,కిర్లంపూడి మండల జనసేన అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ అభ్యర్థన మేరకు జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన మల్లేపల్లి గ్రామానికి చెందిన పితాని నల్లబ్బాయికి చెక్ అందజేసారు.ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం వారి పక్కనే నిలబడుతుందని, అలాగే మన నియోజకవర్గంలో ఎటువంటి ప్రజా అవసరాలున్న వారికి జనసైనికులు అండగా నిలబడి,వారి సమస్యలు పరిష్కారానికి ప్రయత్నం చెయ్యాలని జనసైనికులకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలియచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు.ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడం తన మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్,ఏఎం సి డైరెక్టర్లు సింగూలూరి రాందీపు,గవిని దుర్గాప్రసాద్,మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్,బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు,క్రియావాలంటీర్ ఉలిసి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఈ నెల 18 న నంద్యాల జిల్లాకు వైయస్ షర్మిల రాక.

### ఉపాధి హామీ చట్ట పరిరక్షణ విజయవంతం చేద్దాం.

### డాక్టర్ మందుల రామకృష్ణ.

**శిరివెళ్ళ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 18 వ తేదీన నంద్యాల జిల్లాకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రానున్నారని ఆ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు డాక్టర్ మందుల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అమలు చేసిన వి బి జి రామ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 18వ తేదీన నంద్యాల పార్లమెంట్ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కానాల పల్లెలో మధ్యాహ్నం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాయంత్రం సిరివెళ్లలో బస్సు యాత్రలో భాగంగా సభలో పాల్గొంటారని అందువలన



ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం, మరియు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ రైతులకు నష్టం కలిగించే అమెరికా, భారత్ ఒప్పందాలకు వ్యతిరేకంగా పోరాడండి.

## స్వేచ్ఛ మార్కెట్ పేరుతో మోడీ, అమెరికాతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల పేరుతో ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో చేసుకున్న ఒప్పందాలు భారతదేశంలోని వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం చూపుతాయని ,భారతీయ రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని అందువల్ల రైతులందరూ మోడీ అమెరికాతో చేసుకున్న ఒప్పందాలను వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు ప్రకటన ద్వారా కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇప్పటికే దేశంలో రైతాంగం వాడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగి, పండించిన పంటలకు ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగక, అప్పుల పాలైన రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. . ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ తాజాగా అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వల్ల ఎలాంటి షరతులు సుంకాలు లేకుండా మొక్కజొన్న లు, పత్తి, సోయాబీన్, పండ్లు ఉత్పత్తులు దిగుమతి చేసుకోవడం వల్ల మనదేశంలో ఈ ఉత్పత్తుల పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా పోతుందన్నారు. ఈ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోతారన్నారు. అంతే కాకుండా పాల దిగుమతి చేసుకో వడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారి బతుకులు దుర్భరంగా మారుతాయి. మన ఎగుమతులపై అమెరికా సుంకాలు 18 శాతం విధించడం వల్ల నష్టం కలుగుతుందన్నారు. వీటికి తోడు 2025 విత్తన చట్టాన్ని తీసుకువచ్చి, కార్పొరేట్ కంపెనీలు అమెరికా గుప్పిట్లోకి విత్తన కంపెనీలు పోతున్నాయన్నారు. మార్కెట్ లు, సహకార సొసైటీలు, పంటల బీమా మొదలగు రంగాలను ప్రభుత్వం బాధ్యత నుండి తప్పించి కార్పోరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారన్నారు. రోజురోజుకు వ్యవసాయ రంగానికి కేటాయించి బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోతలు విధిస్తున్నారు. ఎరువుల సబ్సిడీలు తగ్గిస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి కేటాయింపుల్లో కోతలు విధిస్తున్నారు. ఫలితంగా రైతాంగం మద్దతు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల జరుగుతున్నదన్నారు. మన జిల్లాలో నేటికీ పప్పు శనగ పండించిన, మొక్కజొన్న, మినుములు, పెసలు పండించిన రైతులు మద్దతు ధరలు లేక, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. కావున రైతులందరూ అమెరికాతో మోడీ చేసుకున్న వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేసే వరకు మరియు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవరకు రాజకీయాల కతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# పుత్తా ఎస్టేట్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ






**కడప ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16 :** పుత్తా ఎస్టేట్ నందు కమలాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.34.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను త్వరితగతిన మంజూరు చేస్తోందని తెలిపారు. గత 20 నెలల కాలంలో ఒక్క కమలాపురం నియోజకవర్గానికే ఇప్పటివరకు రూ.4.20 కోట్ల సహాయ నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కాలువలో తీసిన డ్రైనేజీ చెత్తను తరలించండి .. అయ్యా



**గుత్తి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్లో గల డ్రైనేజీ కాలవలో చెత్తాచెదారాన్ని బయటకి తీశారు. అయితే వారం రోజులు గడుస్తున్నా రోడ్డుపై ఉన్న చెత్తను తరలించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని పాదచారులు, వాహనాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 7:29 ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న చెత్తను తక్షణమే తరలించాలని అధికారులను పాదచారులు విన్నవించారు

# ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

## -- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం

**ఫిబ్రవరి 16.. (జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండలంలోని గడ్డమనగు గార్డెన్స్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. అసెంబ్లీలో సంబంధిత శాఖ మంత్రి పయ్యావుల కేశవలు గారు బడ్జెట్‌ను సమగ్రంగా ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.

**బడ్జెట్ ప్రధాన అంశాలు :**

విద్య నైపుణ్యాభివృద్ధి
ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల
ఉన్నత విద్యలో సీట్ల పెంపు
పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లు
డిజిటల్ లెర్నింగ్ సదుపాయాల విస్తరణ.

**వైద్య రంగం :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అప్‌గ్రేడ్
జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య విభాగాలు
పేదలకు ఉచిత వైద్య సేవల విస్తరణ
వైద్య సిబ్బంది నియామకాలు

**వ్యవసాయం సాగునీరు :**

రైతులకు పంట మద్దతు ధర బలోపేతం
సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు
డ్రిప్ ఉ స్ప్రింక్లర్ పద్ధతులకు సబ్సిడీలు
గోదాముల నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు.

**పోలవరం ప్రాజెక్టు :**

నిర్మాణ వేగవంతానికి ప్రత్యేక నిధులు
పునరావాస ఉ పునరావస్థాపనకు కేటాయింపులు
ఏజెన్సీ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి

**రాజధాని పట్టణాభివృద్ధి :**

రాజధాని మౌలిక వసతుల అభివృద్ధి
స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు నిధులు
పట్టణాల్లో డ్రైనేజీ, తాగునీటి పథకాలు.

**గిరిజన సామాజిక సంక్షేమం :**

గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు
మహిళా సాధికారతకు ఆర్థిక సహాయం
స్వయం ఉపాధి గ్రూపులకు ప్రోత్సాహం

**యువత ఉపాధి :**

స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు
స్టార్టప్‌లకు ఆర్థిక ప్రోత్సాహం
పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు



ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

**మౌలిక సదుపాయాలు :**

గ్రామీణ రహదారుల నిర్మాణం
తాగునీటి పథకాలు
గృహ నిర్మాణ పథకాలు

విద్యుత్ సరఫరా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే వివరించారు.పోలవరం నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, మాదేపల్లి శ్రీనివాస్, నాలి శ్రీనివాస్,నూకల శ్రీనివాస్, శివకుమార్,వంశీ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లంక మల్ల దేవుని పల్లకి సేవలో పాల్గొన్న : పోలీసు వారు



**గోపవరం ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి న్యూస్) :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బద్వేలు మైదుకూరు ప్రాంతానికి చెందిన లంకమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఊరేగింపు కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ రూరల్ సీఐ కృష్ణయ్య మరియు పోలీస్ సిబ్బంది శ్రీ రామలింగేశ్వర స్వామి పల్లకి ఉత్సవం ఊరేగింపు లో స్వామివారి పల్లకిని మోసి దేవ దేవుని మీద ఉన్న భక్తిని వారు చాటుకున్నారు అక్కడికి వచ్చిన భక్తులను సంబర ఆశ్చర్యం నీ కీ గురి చేశారు. దేవుని కార్యక్రమంలో వాళ్ళు కూడా పాలుపంచుకోవడం ఎంతో సంతోషమైన విషయం. ఈ శివరాత్రి పండుగ కన్నుల పండగ వైభవంగా జరిగింది. అని వచ్చిన భక్తులందరూ సంతోషించారు. వచ్చిన ప్రతి భక్తుడికి ఆ దేవదేవుని కరుణ కటక్షాలు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని. దేవుని పూజలో పాల్గొన్న పోలీసు శాఖ వారు కోరుకున్నారు


# మహాశివరాత్రి సందర్భంగా అల్లాడుపల్లె లో విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రంలో అన్నదానం

**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** అల్లాడుపల్లె దేవళాలలో భద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి వారి దేవస్థానం సమీపంలోలి నిర్మిస్తున్న శ్రీ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనం నకు వచ్చిన భక్తులకు కుల – మత బేధం లేకుండా నిన్నటి ఉదయం నుండి ఈరోజు మధ్యాహ్నం వరకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం వందలాది మందికి ఏర్పాటు జరిగింది. అలాగే మహాశివరాత్రి మరుసటి రోజు అనగా ఈరోజు పెద్ద చీపాడు వాస్తవ్యులు వడ్ల రామలింగయ్య ఆచార్యులు గారి కుటుంబం మరియు పెద్ద చెప్పలి వాస్తవ్యులు పోలిగారం వీర శంకరయ్య ఆచార్యులు కుటుంబం కొన్నేళ్ల నుండి శ్రీ వీరభద్రస్వామి వారికి నైవేద్యం సమర్పించడం ఆచారంగా వస్తున్నది.ఈ కార్యక్రమం లో ఈరోజు జిల్లా వ్యాప్తంగా యావన్మంది విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.ఈరోజు ఈ కార్యక్రమానికి పాల్గొన్న సభ్యులు:అధ్యక్షులు:కమ్మర మురళీకృష్ణ ఆచార్యులు ఉపాధ్యక్షులు:గొడ్లవీటి నాగరత్న ఆచార్యులు సెక్రటరీ:వడ్ల శ్రీధర్ ఆచార్యులు జాయింట్ సెక్రటరీ:బాణాల పద్మనాభాచార్యులు కోశాధికారి: అందె గురు బ్రహ్మఆచార్యులు కమిటీ సభ్యులు: కరమల బాల సుబ్రహ్మణ్యం ఆచార్యులు, గొడ్లవీటి విశ్వనాద్ ఆచార్యులు, గంగణపల్లె మృత్యుంజయ ఆచార్యులు, పేర్నపాటి శ్రీనివాస ఆచార్యులు, కమ్మర ఉదయ్ ఆచార్యులు, చిన్న దండ్లూరు రవీంద్ర ఆచార్యులు, కొరుగోమ్మి గురు బాల బ్రహ్మ ఆచార్యులు,కమ్మర హరినాథ్ ఆచార్యులు, కొర్రపాటి నీలకంఠం ఆచార్యులు, బొల్లవరం కుళ్లాయి ఆచార్యులు, మృత్యుంజయ వీరప్రతాప్ ఆచార్యులు అలాగే ఇతర ప్రాంత విశ్వబ్రాహ్మణులు అందె శ్రీనివాసఆచార్యులు–(గుడిపాడు గ్రామం)కొరుగోమ్మి మురళీకృష్ణ ఆచార్యులు –ప్రొద్దుటూరు వడ్ల వీరభద్ర ఆచార్యులు–ప్రొద్దుటూరుపెద్ద పుత్త సురేంద్ర ఆచార్యులు–ప్రొద్దుటూరుకమ్మర మల్లిఖార్జున ఆచార్యులు ప్రొద్దుటూరు. అలాగే ఈ కార్యక్రమం లో సహకరించి విరాళం యిచ్చిన దాతలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.



# పంట నమోదు కు తుది గడువు ఫిబ్రవరి 20!


## ఇదే చివరి అవకాశం!




**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రైతులు పంట నమోదు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని స్వతహాగా కూడా పంట నమోదు చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి క్రిష్ణారెడ్డి వెల్లడించారు. ముద్దనూరు మండలంలోని రైతులకు రభిలో సాగుచేసిన పంటలను పంట నమోదుకు చివరి తేదీ ఈ నెల 20 చివరి అవకాశం అని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైనా తమ పొలంలో సాగు చేసిన ఆయా పంటలను స్వతహాగా పంట నమోదు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని పంట సాగు వివరాలను స్వతహాగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులు స్వతహాగా చేసుకున్న తరవాత రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట సాగు వివరాలను అప్రోవ్ చేయించుకోవాలి అన్నారు. అలాగే రైతులు ఎపి యప్ ఆర్ పోర్టల్ నందు విశిష్ట సంఖ్య యూనిక్ ఐడి కొరకు నమోదు చేసుకోవాలి అని రైతులకు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి రైతు ప్రతి పథకం లబ్ది పొందుటకు ఈ విశిష్ట సంఖ్య ఐడి ఉపయోగ పడుతుందన్నారు. రైతులు ఎపి ఎయిమ్స్ యాప్ ను కూడా డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పలు పథకాల గురించి సమాచారం తెలుస్తోంది అన్నారు.చీడ పీడల సమాచారం, ఎరువుల యాజమాన్యం గురించి ఆధునిక పద్ధతుల గురించి సమాచారం తెలుస్తుందన్నారు.యూరియా వాడకం పైన రైతులు అవగాహన పొంది వాడకం తగ్గించాలన్నారు.

# ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన

**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణం శ్రీరాములపేటలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జేసీబీలతో ఆక్రమణలు తొలగించడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీవో చంద్రమోహన్ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో ప్రజలు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. హుటాహుటిన ఆక్రమణలు తొలగించడంతో ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో పడిపో యారు. అనంతరం వారాల తరబడి పనులు ప్రారంభిం చకపోవడంతో ప్రజలు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలకృత్యాల కోసం మహిళలు సులభ్ కాంప్లెక్స్ లకు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. ఇళ్లలోకి పందులు, విషపురుగులు చేరుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇర్ఫాన్ బాషా ప్రజల తరపున అధికారులను నిలదీశారు. ప్రజల సమస్యలపై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజలను తీవ్ర అసౌ కర్యానికి గురిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రమోహన్ అలాగే సంబంధిత సచివాలయ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజలతో కలిసి ఇర్ఫాన్ బాషా నేరుగా కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని తక్షణమే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



# శ్రవణా నక్షత్రం సందర్భంగా రతనాల స్వామి ఆలయంలో కుంకుమార్చన



**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** దేవదేవునిగా పేరు గాంచిన వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా సోమవారం స్థానిక పాత మార్కెట్ లోని రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవి (అన్నా చెల్లెలు) ఆలయంలో మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోండి

– ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గానికి సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 59.46 లక్షల రూపాయల 23వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. రాష్ట్రంలో ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడకూడదు అన్న సీఎం చంద్రబాబు నాయుడు గారి సంకల్పం మేరకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సి లు అందిస్తూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలబడుతుంది.ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కౌన్సిలర్ గాజుల శివజ్యోతి,అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,కౌన్సిలర్ కమాల్ బాషా,జనసేన శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల ఊసేది?

ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య

**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరమునకు గాను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు ఇవ్వాల్సిన 30 వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయిల ఊసే లేదని ఎస్ టి యు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య తెలిపారు.12 వ పీఆర్సీ మరియు మధ్యంతర భృతి ప్రకటించాల్సిన ఈ సందర్భంలో వాటికి సంబంధించిన ఆర్థిక వ్యయాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలను వంచించడమేనని తెలిపారు. పీఆర్సీ, డిఎ లు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. బడ్జెట్ లో పాఠశాల విద్యకు తక్కువ శాతం నిధులు కేటాయించారని,వాస్తవంగా 30 శాతం పైగా నిధులు కేటాయించాలని తెలిపారు.వాస్తవానికి భిన్నంగా తక్కువ నిధులు కేటాయించడం వల్ల పాఠశాల విద్య కుంటుపడే ప్రమాదముందని హెచ్చరించారు.కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించి బడుగు బలహీనర్గాల పిల్లలు ఎక్కువగా ఉండే పాఠశాల విద్యను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు .

# నంది వాహన గ్రామోత్సవ కార్యక్రమం



**శిరివెళ్ళ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలో కోటపాడు గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి మరియు శ్రీ భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వెలసిన శివాలయంలో సోమవారం సాయంత్రం నంది వాహన గ్రామోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన అనంతరం సాయంత్రం నంది వాహన ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ బోయ మారినాయుడు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పురోహితులు మరియు ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలకు తక్షణ పరిష్కారం

డాక్టర్ వి. వినోద్ కుమార్



**బాపట్ల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజా ప్రతినిధుల నుంచి వివిధ శాఖలకు అందుతున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భావనతో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదుగురు శాసనసభ్యులు, మంత్రి, ఎంపీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ద్వారా శాఖలకు చేరిన వినతులను అత్యవసరంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల ప్రగతిపై సమగ్ర వివరాలను సమర్పించాలని, పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల జాబితాను సీపీవోకు అందజేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేస్తే పర్యాటకులకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి యం ఎ హెచ్ ఓ,డాక్టర్ ఎస్.విజయమ్మ సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు,డ్వామా,డిఆర్డీఏ,మెప్మా, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ,విజయలక్ష్మి,సింగయ్య, పాల్, రాధమాదవి,వెంకటేశ్వర రావు, మార్క్ ఫెడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి,జి యం.డి ఐ సి.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల,డి పి ఓ.యల్.ప్రభాకర్ రావ్,డి ఈఓ.శ్రీనివాస్,బి.సి. మరియు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీలా,అబ్బులు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు పునాది

తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి వీరేష్

ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ



**హొళగుంద, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి న్యూస్ –** విద్యే భవిష్యత్తుకు పునాది అని,విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాల తో పాటు మండలానికి గుర్తింపు తేవాలని తెలుగు యువత మండలాధ్యక్షుడు బకాడి వీరేష్ ఆకాంక్షించారు.హొళగుంద మండల జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షలు రాయనున్న 350 మంది విద్యార్థులకు తెలుగు యువత మండల అధ్యక్షులు బకాడి వీరేష్ ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి వీరేష్ మాట్లాడుతూ ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ల ఆదేశాల మేరకు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు.విద్యే భవిష్యత్తుకు పునాది అని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే తెలుగు యువత మండల అధ్యక్షుడు బాకాడి వీరేష్ గారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని నాయకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ డా. తిప్పయ్య, ఎం.డి హాలి సర్పంచ్ సుధాకర్, టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్,రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.ఎం.డి ఆదం,మాజీ మండల కన్వీనర్ వీరన గౌడ్,వందవాగలి సర్పంచ్ శేషన్న,,టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్,సొసైటీ డైరెక్టర్ ప్రసాద్,యువ నేత లాబ్ గిరి, టీడీపీ యువనాయకుడు ఈబీజీ భువనేశ్ గౌడ్,వెంకటేష్, రామాంజీ,ఐడీపీ నాగేంద్ర,మలయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.



**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 100 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు.

**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :** పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.లి ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) కె. ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష



**బాపట్ల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా కారంచేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 7 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు నల్లగొర్ల శ్రీనివాసరావు (46)కు ఒంగోలు స్పెషల్ పోక్సో కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి కె. శైలజ సోమవారం తీర్పు వెలువరించారు.2020 సెప్టెంబర్ 29న కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో ఈ ఘటన జరిగింది. తల్లిదండ్రులు పనులకు వెళ్లిన సమయంలో ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న బాలికను మాయమాటలతో తీసుకెళ్లి నిందితుడు అఘాయిత్యానికి పాల్పడినట్లు కేసు నమోదు అయింది. అప్పటి కారంచేడు ఎస్ఐ ఆర్. అహ్మద్ జాని జతీ.చీశీ.136/2020 కింద కేసు నమోదు చేశారు.దర్యాప్తును అప్పటి చీరాల ట్రైనింగ్ డీఎస్పీ శ్రవంతి రాయ్ ప్రారంభించి, సాక్ష్యాలను సేకరించారు. అనంతరం చీరాల డీఎస్పీ పి. శ్రీకాంత్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో సాక్షులు నిర్భయంగా హాజరుకావడానికి పోలీస్ అధికారులు సమన్వయం చేశారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు వాదనలు వినిపించారు.జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమర్థవంతమైన దర్యాప్తు, ట్రయల్ మానిటరింగ్ వల్లనే నిందితుడికి శిక్ష పడిందని తెలిపారు. కేసు విచారణలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

# గురుజాల శ్రీ పార్వతవర్ధన సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే బివి



**నందవరం (ప్రజా జ్యోతి )19:** మండల పరిధిలో గురజాల గ్రామం లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకున్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. శ్రీ పార్వతీ పరమేశ్వర దేవాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, మహా రథోత్సవ హోమంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, పరమేశ్వరుని ఆశీస్సులు అందరికీ కలగాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మార్కెట్ చైర్మన్ కురువ మల్లయ్య,మాజీ జడ్పిటిసి ముగతి గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కాసిం వలి, సహకార పరపతి చైర్మన్ గోపాల్, సోమలగూడూరు వెంకటరామిరెడ్డి, గ్రామ నాయకులు శివారెడ్డి, సత్య రెడ్డి, మరియు భక్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని కోతలు వాతలు కూతలే కోతలు!



**ఫిబ్రవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం ఈ విషయమై స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణంగా బడ్జెట్ ప్రవేశ పెడితే ఏ రాష్ట్ర ప్రజలైన సంక్షేమం, అభివృద్ధి, ధరల తగ్గింపు, నూతన చట్టాల వంటివి ఆశిస్తారని కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కోతలు, వాతలు, కూతలే వున్నాయని విమర్శించారు. ఈ బడ్జెట్ లో సామాజిక ఫించన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలలో కోతలు విధించారని తెలిపారు. అదేవిధంగా త్వరలో విద్యుత్ బిల్లులతో పాటు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఇంటి పన్ను, నీటి పన్ను, పెట్రోల్, డీజిల్, మద్యం ధరలు కూడా పెరగనున్నాయని వివరించారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు పూర్తి ఎక్కడ చేశారని ప్రశ్నించారు. మహాశక్తి, నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, దానికి ప్రత్యామ్నాయంగా చెప్పిన పి4 కానీ, ఉద్యోగ కల్పన కానీ, స్కిల్ డెవలప్మెంట్ బోర్డుకు అనుసంధానం చేసి ఉద్యోగ కల్పన కానీ చేయలేదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ 2 సంవత్సరాలకు 10 వేల రూపాయలే అందించారని, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఊసేలేదన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్ అటకెక్కించారని విమర్శించారు. కూటమి పాలనలో రాష్ట్ర వృద్ధిరేటు 11 శాతం పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారని, కానీ పన్నులు మాత్రం 2 శాతమే పెరగడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో చేయబోయే అప్పులు తప్పా మరోక అంశం వుంటే విమర్శలు చేసే వైసీపీ నాయకులకు కానీ, మేధావులు కానీ చేసే విమర్శలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. అమరావతి, పోలవరం చంద్రబాబు జేబులు నింపేవే అని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ప్రజల కోసం ఇచ్చిన హామీలు పూర్తి చేయలేదని స్పష్టం చేశారు. ఒకవేళ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను రాష్ట్రంలోనే వుండనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీముని పల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, వైసీపీ నాయకులు బాణా కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీని తలపిస్తున్న రాష్ట్ర బడ్జెట్

- ఊహాజనిత అంచనాలతో రూపొందించిన బడ్జెట్
- వాస్తవికతకు పాతర వేస్తున్న కూటమి ప్రభుత్వం
- వైసిపి యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్
- అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం
- జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి ప్రతిపాదించిన అంకెలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి
- కాగితాలకే పరిమితం కానున్న నాగావళి - వంశధార నదుల అనుసంధాన నిధులు
- విద్యా రంగంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్న కూటమి
- బడ్జెట్ లో భారీ అంకెలు చూపించడమే కాదు అమలుపై స్పష్టత అత్యంత అవసరం
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు



**ఆముదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ నేల విడిచి సాము చేసిన చందంగా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికార కూటమి ప్రభుత్వం మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ "అంకెల గారడీని తలపిస్తోందని" ఆక్షేపించారు.మొత్తం రూ.3,32,205 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం,రూ.75,868 కోట్ల ద్రవ్యలోటు,రూ.22 వేల కోట్ల రెవెన్యూ లోటు చూపడం ఆర్థిక అసమతుల్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు,పన్నుల రూపంలో అందాల్సిన ఆదాయం,వాస్తవిక ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలను పక్కనపెట్టి ఊహాజనిత అంచనాలతో బడ్జెట్ రూపొందించారని విమర్శించారు.ఓపెన్ మార్కెట్ ద్వారా రూ.76,182 కోట్లు, కేంద్రం నుంచి రూ.19,033 కోట్లు కలిపి దాదాపు రూ.97 వేల కోట్లు అప్పు చేయాలని ప్రతిపాదించడం రాష్ట్రాన్ని మరింత అప్పుల బారిన పడేసే చర్యగా అభివర్ణించారు.ఇప్పటికే మూడు లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల్లో దేశంలో నెంబర్ వన్‌గా నిలబెట్టిందని ఆరోపించారు.గత ప్రభుత్వ కాలంలో తీసుకున్న అప్పుల ద్వారా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాల కింద ప్రజల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశామని గుర్తుచేశారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో చేసిన భారీ అప్పులతో ఏ పథకాలు అమలు చేశారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు." సంపద సృష్టి అంటే అప్పులు చేయడమేనా?రాష్ట్రాన్ని శ్రీలంకలా మార్చాలనుకుంటున్నారా అని చిరంజీవి నాగ్ ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి,ఆడబిడ్డ నిధి,మహిళా హామీలకు బడ్జెట్‌లో రూపాయి కేటాయింపూ చేయలేదని విమర్శించారు.ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టలేకపోయారని పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,600 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా 54 లక్షల రైతు కుటుంబాలకు ఇచ్చిన రూ.20 వేల హామీని నీరుగార్చారని అన్నారు.ధరల స్థిరీకరణ నిధికి రూ.500 కోట్లు మాత్రమే కేటాయించడం తగిన చర్య కాదని,వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం తగ్గిందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తూతూ మంత్రంగా రూ.1,500 కోట్లు మాత్రమే కేటాయించారని, గతంలో చేపట్టిన 'నాడు–నేడు' సంస్కరణలను కొనసాగించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ,ఐబీ,టోఫెల్ వంటి విధానాలను నిలిపివేయడం పేద విద్యార్థులకు అన్యాయమని పేర్కొన్నారు. ఎన్నన్లు,ఉద్యోగులు,హామీలు పెన్షన్ల విస్తరణపై స్పష్టత లేకపోవడం,50 ఏళ్లకే బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు పెన్షన్ ఇస్తామన్న హామీకి నిధులు కేటాయించకపోవడం గమనార్హమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల బకాయిలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వ లేదని విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీ, ఐఆర్ అంశాలపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడం,సీపీఎస్ రద్దుపై నిశ్శబ్దం పాటించడం హామీలకు విరుద్ధమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని, బడ్జెట్‌లో కూడా ఆ అంశం ప్రస్తావించలేదని విమర్శించారు.ఈ బడ్జెట్ ప్రజల ప్రయోజనార్థం తుదిమెరుగులు దిద్దుకోలేదన్నారు.అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచేలా రూపుదిద్దుకుందని తమ్మినేని చిరంజీవి నాగ్ వ్యాఖ్యానించారు.సంక్షేమం, విద్య, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను పునర్విమర్శించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో సాగునీటి వనరుల అభివృద్ధి పేరుతో బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంకెలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నాగావళి – – వంశధార నదులు అనుసంధానం పేరుతో నిధులు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ,అవి కేవలం కాగితాలకే కానున్నాయని ఆక్షేపించారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక కనిపించడం లేదని ఆయన అన్నారు.అలాగే గత ప్రభుత్వ కాలంలో తమ్మినేని సీతారాం కృషితో ఆముదాలవలస నియోజకవర్గానికి తీసుకువచ్చిన అత్యున్నత విద్యాసంస్థలకు ప్రస్తుత బడ్జెట్‌లో కనీస మౌలిక వసతుల నిధులు కూడా కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.విద్యా రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ఆరోపించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, బడ్జెట్‌లో భారీ అంకెలు చూపించడం మాత్రమే కాకుండా వాటి అమలుపై స్పష్టత అవసరమని దుంపల రామారావు స్పష్టం చేశారు.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కబడ్డీ టోర్నీ విజేతగా సిరిగేర జట్టు



**హొళగుంద, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి న్యూస్ –:** మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన వివేకానంద స్వామి కబడ్డీ టోర్నమెంట్ నందు కర్ణాటక రాష్ట్రానికి చెందిన సిరిగేర జట్టు మొదటి విజేతగా, రెండవ విజేతగా హోలగుంద ఎస్,ఎస్,ఎఫ్ జట్టు నిలిచాయి.మొదటి విజేతగా నిలిచిన సిరిగేర జట్టుకు తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఈ,గోవింద్ గౌడ్ తనయులు రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్ రూ. 30 వేల నగదును బహుమతిగా అందజేశారు.అదేవిధంగా రెండవ విజేతగా నిలిచిన జట్టుకు సర్పంచులు సుధాకర్, శేషప్ప రూ.20 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేశారు.మూడవ విజేతగా నిలిచిన జట్టుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త ఎన్,సి శివ ప్రకాష్ రూ.10 వేల నగదును బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక, మానసిక ఆరోగ్యం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా రెండు రోజులుగా కబడ్డీ పోటీలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చూసుకున్న వాలంటీర్లకు, నిర్వాహకులకు వక్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపేట లో ఉచిత వైద్య శిభిరం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రెడ్డిపేట గ్రామంలో పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్నా జాతీయ సేవా పథకం శిభిరం నందు సోమవారం నాడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో తాడివలస పి. హెచ్.సి కి చెందిన వైద్యులు , సిబ్బంది పాల్గొని ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. సుమారు 100 మందికి పైగా రోగులకు వివిధ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ దామోదర రవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మధుసూదనరావు ,కే సూర్యారావు,డాక్టర్ శ్రీదేవి , ఇతర సిబ్బంది సుమారు 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భోజనానంతరం విద్యార్థులు మరియు గ్రామస్తులకు తాడివలస పి.హెచ్.సి. సిబ్బంది హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.

# రాష్ట్ర బడ్జెట్లో జగ్గంపేట నియోజకవర్గానికి మొండిచేయి


--సుమారు 200 కోట్ల అవినీతి చేయడంతో బడ్జెట్లో నిధులు కేటాయించకపోయినా మాటల్లేవ్..
--ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చండి
--పాటంశెట్టి సూర్యచంద్ర



**కాకినాడ జిల్లా : ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎన్నికల ముందు గత ప్రభుత్వానికి,కూటమి ప్రభుత్వానికి తేడా చూపిస్తామని ప్రతి:మహిళలకు ప్రతి నెల రూ.1500,నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3000 నిరుద్యోగ భృతి,ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మొదలగు అనేక రకాల వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో పాటు జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కిర్లంపూడి సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే ఏలేరు ఆధునికరణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని,ఏలేరు నదిపై శృంగరాయునిపాలెం,కృష్ణవరం బ్రిడ్జి నిర్మిస్తామని, మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని, కిర్లంపూడి,గండేపల్లి గోకవరం మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించి భవనాలు నిర్మిస్తామని, గోకవరంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని, గోకవరం మండలానికి సత్య సాయి డ్రింకింగ్ వాటర్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఇంకా మరెన్నో ఎన్నికల హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత రెండు బడ్జెట్లు పూర్తి అయ్యినా మూడో బడ్జెట్లో కూడా నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని ఎన్నికల హామీలు నెరవేర్చడంలో స్థానిక జ్యోతుల నెహ్రూ విఫలమయ్యారని,మట్టి,ఇసుక మాఫియాలో సఫలమయ్యారని,సుమారు 200 కోట్ల రూపాయలు మట్టి, ఇసుక అక్రమ రవాణా ద్వారా అవినీతి జరిగిందని సూర్యచంద్ర ఆరోపించారు.నిజాయితీగా పనిచేసే వారికి నిధులు మంజూరు జరుగుతాయని, అవినీతి అక్రమాలు చేసేవారికి గట్టిగా మాట్లాడే అవకాశం,ప్రశ్నించే అవకాశం ప్రభుత్వంలో చాలా తక్కువ ఉంటుందని సూర్యచంద్ర తెలిపారు.అవినీతి రహిత జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం,అభివృద్ధితో కూడిన ఆదర్శ జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కృషి చేయాలని సూర్యచంద్ర కోరారు. 2029లో మీ కుమారుడు,మీరు ఎమ్మెల్యేలుగా గెలవడం కోసం చేసే ప్రయత్నాల కంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి నిరంతర ప్రయత్నం చేయాలని సూర్యచంద్ర ఎమ్మెల్యే నెహ్రూకి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలతోనూ,సామాజిక వేత్తలతోను కలిసి అవినీతి నిర్మూలన కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నికల హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

# సమగ్ర అభివృద్ధికి పునాది వేసిన ప్రజాహిత బడ్జెట్

-- ఎమ్మెల్యే వేగేశన




**బాపట్ల, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** రాష్ట్రాన్ని స్థిరమైన ప్రగతి దిశగా నడిపించేలా రూపొందించిన ఈ ఏడాది బడ్జెట్ ప్రజల ఆశలు––ఆకాంక్షలకు ప్రతిబింబమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. సోమవారం బాపట్లలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రూ.3,32,025 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన మార్గరేఖ చూపుతుందన్నారు. వ్యవసాయం, సాగునీరు, పారిశ్రామిక రంగం, విద్య, వైద్యం, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సాధికారతకు ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా సమాన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులకు రూ.18,224 కోట్ల కేటాయింపు రైతులకు బలాన్నిస్తుందని, గృహనిర్మాణానికి రూ.6,357 కోట్ల నిధులు పేదల సొంతింటి కలను సాకారం చేస్తాయని వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు పరిశ్రమలకు ప్రోత్సాహం, పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు ఈ బడ్జెట్‌లో ప్రతిఫలించాయని పేర్కొన్నారు.ఆర్థిక క్రమశిక్షణతో పాటు సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రంపల్లిలో గ్రామంలో వైభవంగా శ్రీ ఈశ్వర స్వామి రథోత్సవ సంబరాలు.

పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య.






**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామంలో శ్రీ ఈశ్వర స్వామి రథోత్సవ వేడుకలు వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ రథోత్సవ కార్యక్రమానికి,రుద్రంపల్లి గ్రామ స్థుల వైసీపీ నాయకులు,ప్రజల ఆహ్వాన మేరకు, శివరాత్రి సందర్భంగా గ్రామంలో జరిగే మహా శివుడి రథోత్సవ కార్యక్రమానికి కళ్యాణదుర్గం సమన్వయ కర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారి రథాన్ని భారీ గజమాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ,రుద్రంపల్లి గ్రామంలో ఇంతటి ప్రతిష్టాత్మకమైన రథోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని,స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదే విదంగా గ్రామంలోని పలు నాయకుల వారి ఇళ్లకు వెళ్లి ప్రత్యేకంగా పలకరించి పార్టీ నాయకుల సమక్షంలో మర్యాద పూర్వకంగా వారి వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడగట్ట నారాయణ,మండల అబ్జర్వర్ ములకనూరు తిమ్మరాయుడు,కుందుర్పి మండల కన్వీనర్ కురుబ హనుమంత రాయుడు,ఎంపిపీ.కమల నాగరాజు,మాజీ సింగల్ విండో చైర్మన్ వన్నూరు రెడ్డి,మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి,రుద్రంపల్లి గంగాధర,మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు నాగలక్ష్మి, మహంతపురం సర్పంచ్ జగన్,కుందుర్పి సర్పంచ్ రామూర్తి, ఎనుముల దొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్,లాయర్ మల్లికార్జున,రుద్రంపల్లి గ్రామ నాయకులలో కె. హనుమంత రాయుడు,వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, బుద్దారెడ్డప్ప గారి గంగన్న, బోయ,సన్నప్ప,కామప్ప, కె.మూర్తి,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# ఓ డ్రైవరన్న, జరా చూసిరా 'కర్ర'న్న

చూసి చూడనట్లు ఉన్నా ఆర్&బి అధికారులు





**దువ్వూరు,ఫిబ్రవరి16 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద ప్రొద్దుటూరు పోయే రహదారి లో డ్రైనేజీ కల్వర్టుకు రంధ్రం ఏర్పడడంతో వాహనదారులు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు.ప్రమాదం జరగకుండా ఉండేందుకు గుంతను మట్టితో పంచాయతీ ఆధికారులు తాత్కాలికంగా పూర్చిన మరల యధావిధిగా గోతి ఏర్పడింది. వీటిని పూర్తిగా తొలగించి నూతన కల్వర్ట్ ఏర్పాటు చేస్తే శాశ్వత పరిష్కారం బాగుంటుందని,ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం పోలేదని వాహనదారులు వాపోతున్నారు.ఇది ఇలా ఉంటే దువ్వూరు టు ప్రొద్దుటూరు రహదారిలో మురళీ నగర్ వద్ద ఉన్న భారత్ పెట్రోలియం బంకు సమీపంలో కల్వర్ట్ కు రంధ్రం ఏర్పడింది.ఏ ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కోవాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

## బంటనహళ్,గుంతకల్లు రోడ్డుకు నిధులు,మంజూరు చేసి మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

బంటనహళ్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ఘన సన్మానం



**గుంతకల్లు ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు, బంటనహ ళ్ గ్రామ అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరోసారి తన కట్టుబాటును చాటుకున్నారు. బంటనహళ్, గుంతకల్లు రహదారి నిర్మాణానికి రూ. 4.3 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పాటు బ్రిడ్జ్ పనులకు కూడా ఆమోదం సాధించడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజకీయంగా నన్ను నిల బెట్టింది బంటనహళ్ ప్రజలే. ఆ గ్రామ అభివృద్ధి నా ధర్మం. రూ. 4.3 కోట్ల రోడ్డు మరియు బ్రిడ్జ్ మంజూరు చేయించి నా మాట ను నిలబెట్టుకున్నాను" అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన తరువా త గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయి. విద్యార్థులు, రైతులు, వ్యాపా రులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులు తొలగిపోతాయి. ముఖ్యం గా వర్షాకాలంలో వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రోడ్డు మరియు బ్రిడ్జ్ నిధుల మంజూరుపై ఆనందం వ్యక్తం చేస్తూ బంటనహళ్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి, ఇంటర్ ఫలితాల్లో బాపట్ల టాప్ లక్ష్యం

– కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పరీక్షల సిద్ధతతో పాటు ఆధార్ నవీకరణ, అపార్ ఐడి నమోదు, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిపై ఆయన సమగ్రంగా చర్చించారు.ఎస్ఎస్సి పరీక్షలకు 100 రోజుల, ఇంటర్మీడియట్‌కు 75 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. డ్రాప్‌అవుట్స్‌ను పూర్తిగా అరికట్టాలని, బాపట్ల మండలంలో ఉన్న 228 మంది డ్రాప్‌అవుట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆధార్ నవీకరణ శాతం 100కు చేరేలా చర్యలు తీసుకోవాలని, అపార్ ఐడి నమోదు ప్రక్రియలో ఎటువంటి జాప్యం ఉండకూడదన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతులైన విద్యార్థులే మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు.సచివాలయాల పరిధిలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలని, కర్లపాలెంలో తక్కువ శాతం నమోదుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో 85 శాతానికి పెంచాలని ఆదేశించారు. పన్నుల రూపంలో సచివాలయాలకు వచ్చే నగదును తక్షణమే ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని సూచించారు. సమావేశంలో డీఈఓ శ్రీనివాస్ సింగ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, సచివాలయాల ఇన్‌చార్జి విజయలక్ష్మి, కోఆర్డినేటర్ యశ్వంత్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం

– ఎంపీపీ పాయం రంగమ్మ ఆసుపత్రి కార్యక్రమాలను సమీక్షించారు.



**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 16 :** మండలం లో కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కూనవరం ఎంపీపీ పాయం రంగమ్మ హాజరై ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, సిబ్బంది హాజరు, మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సమారిటన్ ఫర్ ది నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అందించిన ల్యాబ్ పరికరాలు, మంచాలు, దిండులు, ఐరన్ ర్యాక్‌లు తదితర సామగ్రిని పరిశీలించారు. ఈ పరికరాలతో వైద్యసేవలు మెరుగుపడతాయని ఎంపీపీ తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల తరఫున సంబంధిత సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాజీవ్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, కూనవరం సర్పంచి హేమంత్ గాంధీ, జగ్గవరం సర్పంచి పార్వతి, ఆర్యూర్ సర్పంచి నాగమణి, ఎంపీటీసీలు పాయం సీతారామయ్య, మేకల నాగేశ్వరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు అధికారంలోకి వస్తే నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు ఆ హామీని అమలు చేయాలని రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించకపోవడం మరోసారి నిరుద్యోగులను మోసం చేయడమేనని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. సోమవారం బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ చంద్రమోహన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు నిరుద్యోగ భృతి ఏ ఒక్క నిరుద్యోగికి అయిన ఇచ్చిన పరిస్థితి కనబడలేదన్నారు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో అయినా నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిస్తారనుకుంటే అది కల్పించలేదు ఈ లెక్క ప్రకారం నిరుద్యోగ భృతి ఇంతకు ఇస్తారా లేకుంటే ఇవ్వరా అనేది కూడా నిరుద్యోగులలో అయోమయం పరిస్థితి నెలకొంది ఉద్యోగాల కోసం గ్రామీణ ప్రాంత యువత పట్టణ కేంద్రాలలో కోచింగ్ సెంటర్లలో సంవత్సరాలు తరబడి కోచింగ్ తీసుకుంటూ వేలకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు అటువంటి వారికి నిరుద్యోగ భృతి ఎంతగానో ఉపయోగపడుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి ఎన్నికల హామీల లో భాగంగా నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుచున్నాము లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను అందరినీ ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ నాయకులు రవికుమార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నందవరం మండలం -- గురజాల గ్రామ రథోత్సవం కు హాజరైన ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**నందవరం ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురజాల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ఘనమైన రథోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నందవరం మండలం పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రామలింగేశ్వర స్వామి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాజీవ్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మేధావుల ఫోరం జాయింట్ సెక్రటరీ కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి,జిల్లా ఆర్గనైజేర్ సెక్రటరీ కోటేకల్ లక్ష్మన్న,డిస్టిక్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కడివేళ్ల రంగస్వామి, జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, నియోజకవర్గ వాలంటీర్స్ వింగ్ అధ్యక్షుడు ఎస్. కే. బాబూలాల్, నందవరం మండల యూత్ వింగ్ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి,మండల జనరల్ సెక్రటరీ పెద్దయ్య,గురజాల గ్రామ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ వీరాస్వామి ,రాజారెడ్డి,+., నరసింహ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, రంగా రెడ్డి,పి. జాను, కురువ నరసింహులు,రాయచోటి నరసింహ రెడ్డి, చీ హనుమంతు, కురువ శంకరన్న,రాముడు, రంగన్న, సుజ్ఞానం,కుమార్,రామకేసులు, ఇమ్మనేయల్, శాంతి రాజు, రాజీవ్ రెడ్డి యువసేన వీరేష్,మహేష్, రాముడు,నాగేంద్ర, భీమేష్, బీమన్నా, బసవ రాజు, రాముడు, రమేష్, భీముడు, శేఖర్, భీముడు, కోట ఈరన్న సురేష్,నాగలదిన్నె గ్రామ నాయకులు పీవీ.రాజేష్ శెట్టి, క్యాతం నాగప్ప, తెలుగు రంగన్న, రంగన్న, ఇంతియాజ్,నరసింహ, అదేన్న, నాగరాజు, నడిపి రాముడు,కార్యకర్తలు, యువకులు, అభిమానులు మరియు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## రణస్థలం పంచాయతీలో డ్రైనేజ్ పరిశుభ్రత పనులు

– ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు

– వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా సాగుతున్న పనులు

– ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మీదుగా వెళ్తున్న పంచాయతీ ప్రజలకు , వాహనదారులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ,పంచాయతీని పరిశుభ్రంగా ఉంచేందుకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ పనుల నేపద్యంలో ప్రజలకు ,వాహనదారులకు రాకపోకల సమయంలో ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడటమే ప్రధాన లక్ష్యమని భానోజీ నాయుడు తెలిపారు. కాలువలలో పేరుకుపోయిన చెత్త ,మట్టిని తొలగించి నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలువలు ,రహదారుల పక్కన చెత్త వేయకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలను కోరారు. పంచాయతీ పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

-- ఆర్డీవో గ్లోరియా సూచనలు



**బాపట్ల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కర్లపాలెం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. కార్యక్రమానికి బాపట్ల ఆర్డీవో గ్లోరియా హాజరై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ఫిర్యాదులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, పెండింగ్ కేసులను తక్షణమే క్లియర్ చేయాలని ఆమె సూచించారు. పీపీపీ మరియు భూ సంబంధిత అంశాల్లో ఖచ్చితత్వం పాటిస్తూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యతగా భావించాలని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వచ్చే ఆదాయ, వారసత్వ, భూమి మార్పిడి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఫీల్డ్ స్థాయిలో అధికారులు పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని, సమన్వయంతో పని చేస్తేనే ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పెరుగుతుందని ఆర్డీవో తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీదేవి, డిప్యూటీ తహశీల్దార్‌లు, సచివాలయ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల పరిణయ మహోత్సవము ,శాంతి లీలా కళ్యాణము...

భక్తులను అలరించిన ఎదురుకోలు,ఉత్సవం,కళ్యాణ రాయబారం..



**ముత్తుకూరు, ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ) :** కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోగల,శ్రీ కామాక్షి దేవి సమేత,శ్రీ సిద్దేశ్వర స్వామి వారి మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా రెండవ రోజు సోమవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల పరిణయ మహోత్సవము,శాంతి లీలా కళ్యాణం,అంగరంగ వైభవంగా జరిగింది, ఆలయ అర్చకులు గూడలి నగేష్ శర్మ, ఉదయం నుంచే స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ విశేష పూజలు నిర్వహించారు,స్థానిక తెలుగు బేరి వైశ్య భక్త బృందం వారి ఆధ్వర్యంలో సాంప్రదాయ ప్రదంగా,ఎదురు కోలు ఉత్సవం, స్వామివారి కళ్యాణ రాయబారం వేడుకను శైవగామ ప్రతిష్టా చార్యులు బ్రహ్మశ్రీ నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి కనుల పండుగగా నిర్వహించారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్ల వారి కళ్యాణ పరిణయ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ సుబ్బయ్య శాస్త్రి, ఆలయ ప్రధానఅర్చకులు గూడలి నగేష్ శర్మ, పలువురు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలు నడుమ శాస్త్రోత్తంగా కన్నుల పండుగగా కళ్యాణ వైభవం కార్యక్రమాన్ని జరిపించారు, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు, ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణం వేదమంత్రాలతో శివనామస్మరణతో మార్మోగింది పై వేడుకను కనులారా తిలకించేందుకు స్థానిక మహిళా భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారి కళ్యాణ వైభవాన్ని తిలకించి భక్తి పరవశంతో మహిళా భక్తులు మంత్రముగ్ధులైనారు, కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం జరిగింది, పై కార్యక్రమం ఏర్పాట్లను ఆలయాల ఈ ఓ వి, గిరి కృష్ణ చైర్మన్, ఎం శ్రీనివాసులు దగ్గరుండి పర్యవేక్షించారు, కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# రుద్రంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు.


పండుగ వాతావరణంలో మెరిసిన భక్తులు.

జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు.

ఎంతో ఘనంగా ముగిసిన రథోత్సవ వేడుక.

**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి : ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి).:** కుందిర్పి మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఈశ్వర స్వామీ దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. వివరాల్లోకి వెళ్తే శివరాత్రి సందర్భంగా శివాలయంలో ఆ పరమ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యంగా మొదటి రోజున ఆదివారం నాడు గణపతి పూజను ప్రారంభించి,పంచగవ్య ప్రాసనం, కలశ స్థాపన, నవగ్రహ పూజలు చేసి,ఉపవాసాలు చేస్తూ,కన్యాలగ్న శుభముహూర్తాన పార్వతి పరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవాన్ని జరిపి,మహా శివరాత్రి సందర్భంగా జాగరణము చేస్తూ, బజనలు,తీర్థ ప్రసాదాలను ప్రసాదిస్తూ జరిపించడం జరిగింది. మరుసటి రోజు సోమవారం ఉదయాన్నే గంగపూజ, అభిషేకములు,రథానికి హోమాలు,జరిపి ఆ పరమ శివుడి సన్నిధికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా అందరికీ మంచి భోజానాలను అందిస్తారు.మరియు సాయం త్రము వేళాన సుమారు ఐదు గంటల సమయంలో మేళతాళాలతో,నంది ధ్వజములతో, అత్యంత వైభవముగా రథాన్ని పూలమాలలతో అలంకిస్తారు. అంతేకాక వీధుల గుండా రథాన్ని లాగుతూ,ఎంతో ఖుషీగా లాక్కుంటూ వెళ్లి స్వామి వారి నంది గుడి దగ్గర పూజ ను జరిపి రథాన్ని మరలా యధా స్థితికి చేర్చుతారు.ఈ శివరాత్రి రథోత్సవ అద్భుత సన్నివేశాన్ని చూడడానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది.ముఖ్యంగా ఈ రథోత్సవ వేడుకలు సానుకూలంగా సాగడానికి,జాతరలో ఎటు వంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా మండల ఎస్సై.మహేష్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేసి,ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకుంది.మరియు గ్రామ ప్రజలు,పెద్దలు సమక్షంలో జాతర మహోత్సవం వైభవంగా జరిగింది.






# కంబాలదిన్నె మారెమ్మ తల్లి ఆలయ వైభోగం

తల్లి అనుగ్రహం తో గ్రామం శ్రేయస్సు

పక్క గ్రామాల నుండి భారీగా భక్తుల రాక



**ఫిబ్రవరి 16 మైలవరం (ప్రజా జ్యోతి) :** కడప జిల్లా మైలవరం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో మారెమ్మ తల్లి ఆలయంలో భక్తి పరవశంతో వైభోగం కొనసాగుతోంది. గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తల్లికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, పూలు, కుంకుమ, పసుపుతో శోభాయమానంగా అలంకరిస్తున్నారు.తాజాగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అలంకరణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారికి పట్టు వస్త్రాలు అలంకరించి, పూలమాలలు సమర్పించి, దీపారాధనలు నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటూ, నైవేద్యాలు సమర్పిస్తూ భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ ఆలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని తెలిపారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం జాతర, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. జాతర సమయంలో వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు.ఆలయ పరిసర ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. మహిళలు దీపాలు వెలిగిస్తూ ప్రార్థనలు చేస్తుండగా, యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామ ఆలయ శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు.భక్తులు మాట్లాడుతూ, మారెమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం, పంటల అభివృద్ధి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తల్లిని ప్రార్థిస్తే తొలగిపోతాయని చెబుతున్నారు.స్థానిక కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని వెల్లడించారు.

# గుడిబండ మండలం చిగతుర్పి గ్రామంలో చిరుత దాడి

-- రైతుల ఆందోళన



**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16 : సత్యసాయి జిల్లా స్టాప్ రిపోర్టర్ :** గుడిబండ మండలం పరిధిలోని చిగతుర్పి గ్రామంలో ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి రెండు మేక పిల్లలను చంపేసింది. గ్రామానికి చెందిన రైతు బసవరాజు తన పాకలో మేక పిల్లలను ఉంచగా, అర్ధరాత్రి తర్వాత చిరుత పాకపై దాడి చేసింది. తెల్లవారుజామున మేకలు చనిపోయినట్లు గమనించిన రైతు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. రైతు బసవరాజు మాట్లాడుతూ, “ఈ దాడి వల్ల నాకు రూ.15వేల వరకు నష్టం వాటిల్లింది. పశువులను కాపాడుకోవడం చాలా కష్టంగా మారింది” అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్థులు ఈ ఘటనతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి దాడులు తరచుగా జరుగుతున్నాయని వారు తెలిపారు. అటవీ శాఖ అధికారులు గ్రామంలో పరిశీలన చేసి, ప్రజల ఆందోళనను తగ్గించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు

# హేమావతి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అగ్నిగుండ ప్రవేశానికి జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లు పరిశీలన



**అమరాపురం,( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మహాశివరాత్రి వేడుకల సందర్భంగా అమరాపురం మండలంలోని హేమావతి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, సోమవారం సాయంత్రం స్వయంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. 17న అగ్నిగుండ ప్రవేశం, 18న సిడీమానోత్సవం, 19న చిన్న రథోత్సవం, 20న బ్రహ్మోత్సవ రథోత్సవం జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు హాజరుకానున్నారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, “భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాం. వృద్ధులు, మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. దర్శన క్యూ లైన్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రసాద కౌంటర్లు, అన్నప్రసాద పంపిణీ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాం” అని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సి.ఐ రాజ్ కుమార్, అమరాపురం ఎస్ఐ వలి భాష, పోలీస్ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# అర్హులందరికీ అక్రిడేషన్లు ఇవ్వండి

అక్రిడేషన్ మంజూరులో జరిగిన అక్రమాలపై -- విచారణ జరపండి

గ్రీవెన్స్ లో --- జర్నలిస్టలు వినతి






**పుట్టపర్తి, (ప్రజా జ్యోతి) పిబ్రవరి 16: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికి అక్రీడేటేషన్లు మంజూరు చేయాలని అలాగే అక్రీడేటేషన్లు మంజురులో అనేక అక్రమాలు అవకతవకలు జరిగాయాని అర్హులకంటే అనర్హులకు అక్రీడేటేషన్లు మంజూరు చేశారాని అక్రమాలపై ఉన్నత అధికారులు విచారణ జరిపించాలని అక్రమాలకు అడ్డుకట్ట వేసి అర్హులైన జర్నలిస్టలు అందరికి అక్రీడేటేషన్లు మంజూరు చేయాలని గ్రీవెన్స్ లో జిల్లా పౌర సంబంధాల శాఖ డిప్యుటీ డైరెక్టర్ రామ సుబ్బయ్య (ఇంచార్జ్ ) కు పలువురు జర్నలిస్టులు సోమవారం నాడు గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లాలో అక్రీడేటేషన్లు మంజూరులో సీనియర్ జర్నలిస్టులకు అన్ని అర్హతలు కలిగి ఉన్న పత్రికలకు అక్రీడేటేషన్లు మంజూరు చేయకుండా అన్యాయం చేశారాని మరోపక్క అర్హత లేని పత్రికలకు ఎలాంటి అర్హతలు లేని నకిలీ జర్నలిస్టులకు అక్రీడేటేషన్లు మంజూరు చేశారాని దీంతో నిజమైన జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని కనుక అధికారులు స్పందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రీడేటేషన్లు మంజూరు చేయాలని అలాగే అక్రీడేటేషన్లు మంజూరులో జరిగిన అడ్డుగోలు అక్రమాలపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు చేపట్టాలని జర్నలిస్టలు విన్నవించారు. ఈ సందర్భంగా డిప్యుటీ డైరెక్టర్ రామ సుబ్బయ్య మాట్లాడుతూ. జర్నలిస్టులకు న్యాయం చేస్తామని అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు అక్రీడేటేషన్లు మంజూరు చేస్తామని అలాగే అక్రీడేటేషన్లు మంజూరులో జరిగిన అక్రమాలపై విచారణ చేపడతామని ఇంచార్జ్ ఏ డి రామ సుబ్బయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎపి జర్నలిస్టుల హక్కుల వేదిక వ్యవస్థాప అధ్యక్షులు వడ్డే గంగాధర్ సీనియర్ జర్నలిస్ట్ బుజంగారావు (బుజ్జి) సాయంకాలం జిల్లా ప్రతినిధి రవి రమేష్ బాబు కోలా బ్రహ్మ కృష్ణమూర్తి రవి నాయక్ గోవర్ధన్ రాజశేఖర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకునేందుకు తెదేపా నేతల పయనం...!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిరెడ్డి సురేష్, బేతపూడి నరసయ్య, భట్టిప్రోలు నాగేశ్వరరావు, బట్టపర్తి రాజు, మంతెన శ్రీనివాసరావులు సోమవారం కారులో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్న తెదేపా నేతలు వారి మొక్కులు తీర్చుకోవడానికి ఇక్కడికి సుమారు 800 కిలోమీటర్ల దూరంలోని తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ క్రైస్తవ పుణ్యక్షేత్రం వేలంకిని మాత వద్దకు పయనమయ్యారు. ఈ సందర్భంగా వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ...మైలవరం ఎమ్మెల్యేగా వసంత కృష్ణప్రసాదు గెలుపొందాలని వారు ఆకాంక్షిస్తూ, ఆయనతో పాటు కూటమి గెలిస్తే వేలంకిని మేరీమాత ఆలయానికి విచ్చేసి ప్రార్ధనల్లో పాల్గొంటామని వారు మొక్కుకున్నట్లు తెలిపారు. వీరికి మండల తెదేపా అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, జి.కొండూరు టీడీపీ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), అభినందనలు తెలిపారు.


# జమ్మల బండ గ్రామంలో భూ రీసర్వే అవగాహన కార్యక్రమం




**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ:మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీలో తహశీల్దారు శ్రీధర్ ఆధ్వర్యంలో భూ రీసర్వే పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మలబండ గ్రామపంచాయతీ లో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో రైతుల భూములను రీసర్వే చేయాలని నిర్ణయించిందని తెలిపారు. రైతులు సర్వేయర్‌లకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తహశీల్దారు రైతులకు సూచిస్తూ, రీసర్వే సమయంలో ఆధార్ కార్డు, ఫోటోలు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్, భూమి సంబంధిత పత్రాలు తప్పనిసరిగా అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి, ఆర్‌ఎ నేలకోటప్ప, గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల సర్వేయర్ విఆర్ మల్లేష్, సర్వేయర్లు నాగభూషణ్, దేవన్న, రవికుమార్, చేతన్, హనుమంతరాయ్, మంజునాథ్, రమేష్, పవన్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిన్నర విలువైన లోహపు లోడుతో చెక్కేసిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

చాకచక్యంగా ఛేదించిన అన్నమయ్య జిల్లా పోలీసులు





**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి డిఎస్పీ శ్రీ ఎం.ఆర్. కృష్ణమోహన్ గారు సోమవారం డిఎస్పీ గారి కార్యాలయంలో మీడియా సమావేశంలో దారిదోపిడీ కేసు వివరాలను వెల్లడించారు. రామపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ భారీ ట్రక్కు దొంగతనం కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి, నిందితులను అరెస్ట్ చేశారు.కేసు వివరాలు ఈ నెల 14వ తేదీన మహారాష్ట్రకు చెందిన ట్రక్కు డ్రైవర్ షేక్ ఇర్ఫాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రామాపురం పోలీస్ స్టేషన్ జతీ.చీశీ. 21/2026, ఖ/o 309(6) దీచీూ-2023 కింద కేసు నమోదైంది. బాధితుడు ట్రక్కులో విలువైన లోహపు ముద్దలను తరలిస్తుండగా, నిందితులు లోన్ ఈఎంఐ బాకీ ఉన్నామంటూ నమ్మించి, అడ్డగించి, డ్రైవర్‌పై దాడి చేసి ట్రక్కుతో సహా పరారయ్యారు.పోలీసుల మెరుపు దాడులు జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో రంగంలోకి దిగిన లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, హెచ్. కృష్ణంరాజు నాయక్, అన్నమయ్య జిల్లా సీసీఎస్ సీఐ యం.చంద్రశేఖర్ టీమ్ మరియు రామాపురం ఎస్ఐ కె.బి.శివకుమార్ బృందాలు ఈరోజు చిట్లూరు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో దాడులు నిర్వహించారు. పారిపోవడానికి ప్రయత్నించిన నలుగురు నిందితులను పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు (మహారాష్ట్రకు చెందిన వారు):

1. రాజ పుత్ర మల్లారి పిండే (32)
2. నిసార్ రఫీక్ షేక్ (23)
3. లక్ష్మణ్ దిగంబర్ షేక్ (35)
4. సూరజ్ రమేష్ చౌదరి (29)

స్వాధీనం చేసుకున్న సొత్తు (విలువ సుమారు రూ. 1.50 కోట్లు)
=జీ40-ఈూ-6419 నంబరు గల అశోక్ లేలాండ్ ట్రక్కుట్రక్కులో ఉన్న 33 లోహపు ముద్దలు (ూాశ చాశ్రీశ్రీశీఎ -- 1.80% ాచీ చాశ్రీశ్రీశీఎ)నేరానికి ఉపయోగించిన వీఎ45-ూూ-1923 నంబరు గల స్కార్పియో వాహనం.దాడికి ఉపయోగించిన తోలు కొరడా మరియు 5 సెల్‌ఫోన్లు.
క్లిష్టమైన ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.


# బిజినెస్

# అందరూ వాట్సాప్ స్పామ్ బాధితులే




వాట్సాప్‌లో స్పామ్ మెసేజ్‌లు, కాల్స్ బెడద ఎక్కువైపోయాయి. దీనిపై చాలామంది నుంచి ఫిర్యాదులు కూడా వెల్లువెత్తాయి. ముఖ్యంగా అంతర్జాతీయ నెంబర్లతో వచ్చే కాల్స్ మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇలాంటి స్పామ్ మేసేజ్‌లు, కాల్స్‌ను ఆసరాగా తీసుకుని సైబర్ మోసగాళ్లు కూడా రకరకాల స్కామ్‌లతో సామాన్యులను బురిడీ కొట్టిస్తున్నారు. పెరుగుతున్న డిజిటల్ వినియోగానికి తగినట్టుగా ఈ స్పామ్ కాల్స్, మేసేజ్‌లు పట్టణాలకే పరిమితం కాలేదు, గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రతి వాట్సాప్ యూజర్ ప్రతిరోజూ ఏదొక స్పామ్, ప్రమోషనల్ వాట్సాప్ మెసేజ్‌లను ఎదుర్కొంటున్నారు. ప్రముఖ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో మరిన్ని వివరాలు బహిర్గతం అయ్యాయి. దాదాపు 96 శాతం వాట్సాప్ యూజర్లు ప్రతిరోజూ ఈ స్పామ్ మెసేజ్, కాల్స్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల కస్టమర్ల ప్రైవసీ, డేటా దుర్వినియోగం, స్పామ్‌ల తనిఖీలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వాట్సాప్‌లో ప్రతిరోజూ రకరకాల ప్రమోషనల్, స్పామ్ మెసేజ్‌లు వస్తున్నాయని యూజర్లు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా 324 జిల్లాల్లోని వాట్సాప్ యూజర్ల నుంచి లోకల్ సర్కిల్స్ వివరాలను సేకరించగా, కేవలం 4 శాతం మంది మాత్రమే తమకు అటువంటి మెసేజ్‌లు రావట్లేదన్నారు. సగం మందికి(54 శాతం) పైగా యూజర్లు రోజుకు మూడు సార్లు స్పామ్ మెసేజ్‌లు వస్తున్నాయని, 30 శాతం మంది 4-7 స్పామ్ మెసేజ్‌లను, 11 శాతం మంది 8, అంతకంటే ఎక్కువ మెసేజ్‌లు వస్తున్నాయని చెప్పారు. ఈ మెసేజ్‌లలో ఎక్కువగా బిజినెస్ అకౌంట్ల నుంచి వస్తున్నాయని, స్పామ్ మెసేజ్‌లు పంపేవారు వాట్సాప్ ప్లాట్‌ఫామ్‌కు డబ్బు చెల్లిస్తున్నారని యూజర్లు తెలిపారు. ప్రస్తుతం వస్తున్న స్పామ్‌లు మూడేళ్ల నాటితో పోలిస్తే గణనీయంగా పెరిగాయని లోకల్ సర్కిల్స్ నివేదిక అభిప్రాయపడింది. గత 36 నెలల్లో స్పామ్‌ల సమస్య మరింత తీవ్రమైందని డేటా చెబుతోంది. రోజుకు ఒకటి నుంచి మూడు స్పామ్ మెసేజ్‌లను ఎదుర్కొనే యూజర్ల సంఖ్య తగ్గినప్పటికీ, 4-7 మెసేజ్‌లు, 8 లేదా అంతకంటే ఎక్కువ స్పామ్ మెసేజ్‌లను చూసే యూజర్ల సంఖ్య బాగా పెరిగింది. ప్రతిరోజూ 8 లేదా అంతకంటే ఎక్కువ స్పామ్ మెసేజ్‌లు చూసే వారు 2023లో 11 శాతం ఉండగా, ఇప్పుడు 19 శాతానికి పెరిగారు.

## ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి



పూర్తిస్థాయిలో ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. మనదేశంలో గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగానికి కొన్ని గంటల ముందు శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. భారత్‌కు ఉన్నటెక్నాలజీ ప్రతిభ, జాతీయ వ్యూహం, టెక్నాలజీ సామర్థ్యంపై నమ్మకం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ స్వదేశీ నైపుణ్యం ద్వారా ఏఐలో సరైన స్థాయిలో అమలు చేసేందుకు విధానపరమైన ప్రోత్సాహం కలిగి ఉంది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ఇండియాఏఐ మిషన్ లక్షలాది మందికి అవసరమైన సాధనంగా మారుతోంది. కంప్యూటర్ సామర్థ్యాన్ని విస్తరించేందుకు, స్టార్టప్‌లకు మద్దతిచ్చేందుకు, హెల్త్‌కేర్, వ్యవసాయం, పబ్లిక్ సర్వీసెస్‌లో యాప్‌లను రూపొందించడంలో విజయవంతమైందని శామ్ ఆల్ట్‌మన్ వివరించారు. ఏఐ టూల్స్‌ను వేగంగా ఉపయోగించడంలో 10 కోట్లకు పైగా యాక్టివ్ యూజర్లతో అమెరికా తర్వాత రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో భారత్ పూర్తిస్థాయి ఏఐ లీడర్‌గా ఉండటానికి అన్ని అర్హతలను కలిగి ఉంది. ఏఐ ప్రయోజనాలను విస్తరించేందుకు యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీపై పురోగతి అవసరమని శామ్ ఆల్ట్‌మన్ వెల్లడించారు.

## ఈ ఏడాది పీఎస్‌బీల లాభాలు రూ. 2 లక్షల కోట్లకు పైనే




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు(పీఎస్‌బీ) రూ. 2 లక్షల కోట్లకు పైగా రికార్డు లాభాలను సాధిస్తాయని ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగ ఆర్థికంగా బలపడుతోందని, స్థిరమైన లాభాలను చూస్తున్నాయని ఆయన తెలిపారు. పీటీఐతో జరిగిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయి, డిపాజిట్లు అంతే స్థాయిలో పెరుగుతున్నాయి. ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ సామర్థ్యం బలంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఈ ఏడాది పీఎస్‌బీలో క్రెడిట్ వృద్ధి దాదాపు 12 శాతం వద్ద ఉంది. ఇదే సమయంలో డిపాజిట్ల వృద్ధి దాదాపు 10 శాతం ఉందని నాగరాజు వివరించారు. ఈ నేపథ్యంలో పీఎస్‌బీలు చారిత్రాత్మక లాభాలను చూడనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలోనే దాదాపు రూ. లక్ష కోట్లను చేరుకున్నాయి. మిగిలిన సగంలో రూ. 2 లక్షల కోట్లను దాటడం సులభమేనని ఆయన అభిప్రాయపడ్డారు. గత మూడేళ్లలో బ్యాంకింగ్ రంగం ఆదాయం భారీగా పెరిగింది. 2022-23లో పీఎస్‌బీలు రూ. లక్షల కోట్లకు పైగా లాభాలను చూశాయి. 2023-24లో రూ. 1.41 లక్షల కోట్లను, 2024-25లో రూ. 1.78 లక్షల కోట్ల లాభాలను నమోదు చేశాయని ఎం నాగరాజు పేర్కొన్నారు.

## రూపాయికి ముడి చమురు సెగ!



అమెరికా ఒత్తిడితో రష్యాయేతర చమురు కొనుగోళ్లకు భారత్ మొగ్గు చూపడం ద్వారా రూపాయి మరింత బలహీనపడనుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. ఖరీదైన రష్యాయేతర ముడి చమురు కొనుగోలు కారణంగా 2026 నాటికి డాలర్‌తో రూపాయి విలువ 93కి పడిపోవచ్చని విశ్లేషించింది. గతేడాది కాలంలో డాలర్‌తో రూపాయి 5 శాతం పతనమై 92 మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. "గతేడాది డాలర్‌తో పోలిస్తే 5 శాతం క్షీణించిన రూపాయి ఇటీవల యుఎస్- ఇండియా వాణిజ్య ఒప్పందం వల్ల ప్రస్తుతం రూ.90.4 వద్ద నమోదవుతోంది. మేము గతంలో డాలర్‌తో రూపాయి విలువ 95కి చేరుతుందని అంచనా వేయగా.. ఇప్పుడు 2026 చివరి నాటికి రూపాయి మరింత నెమ్మదిగా క్షీణించి సుమారు 93 వద్ద ట్రేడ్ కావొచ్చని భావిస్తు న్నాము. మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు తరలిపోవడం, వాణిజ్య ఒప్పందం ప్రకారం ఖరీదైన రష్యాయేతర ముడి చమురు వైపు మళ్లడం ఈ క్షీణతకు కారణ మవుతాయి." అని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది. అమెరికా వడ్డీ రేట్ల తగ్గింపు ఆసియా కరెన్సీలకు మద్దతునిస్తుందని.. అయితే దేశీయ స్థిరత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఫిచ్ తెలిపింది. 'బలహీనమైన యుఎస్ డాలర్ నేపథ్యం ఎంపిక చేసిన కరెన్సీలకు మద్దతు ఇస్తుంది.. కానీ లాభాలు అసమానంగా ఉంటాయి. బలమైన కరెంట్ ఖాతాలు, ఆర్థిక లోటు, వాణిజ్య క్షీణత లేదా జోక్యం ఎక్కువగా ఉండే దేశాల కరెన్సీలు తమ విలువను నిలబెట్టుకోవడంలో ఇబ్బంది పడతాయి." అని ఫిచ్ తెలిపింది.

## దేశీయంగా మొట్టమొదటి స్టోర్ ప్రారంభించిన నథింగ్ ఇండియా




ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, టెక్ గ్యాడ్జెట్‌లకు భారత మార్కెట్ అత్యంత అనువైన కేంద్రంగా మారుతోంది. ఇప్పటికే భారత్ మార్కెట్లో రిటైల్ స్టోర్ల ఏర్పాటుతో ఎంట్రీ ఇచ్చిన యాపిల్ రికార్డు స్థాయిలో అమ్మకాలను సాధిస్తోంది. ఈ క్రమంలో మరో గ్లోబల్ కంపెనీ, బ్రిటీష్ బ్రాండ్ నథింగ్ దేశీయంగా తన మొట్టమొదటి ఫ్లాగ్‌షిప్ రిటైల్ స్టోర్‌ను ఏర్పాటు చేసింది. బెంగళూరులో ఏర్పాటు చేసిన ఈ స్టోర్ ప్రారంభానికి నథింగ్ సీఈఓ కార్ల్ పీ, కో-ఫౌండర్, నథింగ్ ఇండియా ప్రెసిడెంట్ అకిల్ ఎవాంజెలిడిస్ హాజరయ్యారు. ఈ ఫ్లాగ్‌షిప్ స్టోర్ ద్వారా కంపెనీ భారత మార్కెట్లో తన బ్రాండ్ కింద ఉన్న స్మార్ట్‌ఫోన్, దుస్తులు సహా ఇతర ఉత్పత్తులను విక్రయించనుంది. దేశీయంగా కంపెనీ విస్తరణకు ఈ స్టోర్ కీలక మైలురాయిగా నిలుస్తుందని కంపెనీ అభిప్రాయపడింది. ఇప్పటికే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తమ బ్రాండ్‌కు స్థానిక కమ్యూనిటీ సంబంధాలు మరింత బలపడేందుకు ఈ స్టోర్ సహకారం అందిస్తుందని అభిప్రాయపడింది. బెంగళూరులోని ఇందిరానగర్‌లో ఉన్న ఈ స్టోర్ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలు అందుబాటులో ఉంటుందని నథింగ్ ఇండియా స్పష్టం చేసింది. ఇప్పటివరకు నథింగ్ కంపెనీ లండన్‌లో మాత్రమే స్టోర్‌ను నిర్వహిస్తోంది. దీని తర్వాత భారత్‌లో మాత్రమే రెండో స్టోర్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ స్టోర్‌లో నథింగ్ స్మార్ట్‌ఫోన్‌లతో పాటు స్మార్ట్‌వాచ్‌లు, ట్రూ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్, ఇతర స్మార్ట్ పరికరాలను కస్టమర్లు స్వయంగా సందర్శించి కొనుగోలు చేయవచ్చని కంపెనీ వెల్లడించింది.

# న్యూజిలాండ్‌కు కొత్త కెప్టెన్





న్యూజిలాండ్ మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. స్టార్ ఆల్‌రౌండర్ అమేలియా కెర్ ఆ జట్టు నూతన ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా నియమించబడింది. సోఫీ డివైన్ గతేడాది వన్డే ప్రపంచకప్ తర్వాత కెప్టెన్సీ నుంచి తప్పుకున్న నేపథ్యంలో కెర్ న్యూజిలాండ్ సారథిగా బాధ్యతలు చేపట్టింది. 25 ఏళ్ల కెర్ 2016లో 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసింది. కుడి చేతి వాటం బ్యాటర్, లెగ్ స్పిన్నర్ అయిన కెర్.. ఇప్పటివరకు 84 వన్డేలు, 88 టీ20లు ఆడింది. వన్డేల్లో 4 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీల సాయంతో 2304 పరుగులు చేసింది. ఇందులో ఓ డబుల్ సెంచరీ కూడా (232లి) ఉంది. అలాగే బౌలింగ్‌లో ఓ ఐదు వికెట్ల ప్రదర్శన సహా 106 వికెట్లు తీసింది. టీ20ల్లో 100కు పైగా స్ట్రయిక్‌రేట్‌తో, 5 హాఫ్ సెంచరీల సాయంతో 1453 పరుగులు చేసిన కెర్.. బౌలింగ్‌లో 2 నాలుగు వికెట్ల ప్రదర్శనల సాయంతో 95 వికెట్లు తీసింది. కెర్ 2024 టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేసి ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ అవార్డు గెలుచుకుంది. అదే ఏడాది ఐసీసీ మహిళల ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కూడా గెలుచుకొని, ఈ ఘనత సాధించిన తొలి న్యూజిలాండ్ ప్లేయర్ అయ్యింది. కెర్ న్యూజిలాండ్ ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా ఎంపికైన తర్వాత భావోద్వేగానికి లోనైంది. న్యూజిలాండ్ తరఫున ఆడటం నా చిన్ననాటి కల. ఇప్పుడు కెప్టెన్‌గా అవకాశం రావడం గొప్ప గౌరవమని పేర్కొంది. ఈ జట్టులో ఉన్న ప్రతిభ, కృషి, అంకితభావం నన్ను ఉత్సాహపరుస్తున్నాయి. మనం కలిసి గొప్ప విజయాలు సాధించగలమని నమ్ముతున్నాను అంటూ కెర్ సోషల్‌మీడియాలో ఓ సందేశాన్ని పోస్ట్ చేసింది. కెర్ ఎంపికపై ఆ జట్టు హెడ్ కోచ్ బెన్ సాయర్ హర్షం వ్యక్తం చేశారు. కెర్ జట్టులో గౌరవం పొందిన నాయకురాలు. ఆమె నాయకత్వం న్యూజిలాండ్ మహిళల క్రికెట్ భవిష్యత్తుకు స్థిరత్వం, నిరంతరతను ఇస్తుందని అన్నారు. కెర్ తన కెప్టెన్సీ కెరీర్‌ను జింబాబ్వేతో జరిగే హోమ్ సిరీస్‌తో ప్రారంభించనుంది. ఫిబ్రవరి 25న సెడ్డన్ పార్క్‌లో జరిగే మొదటి టీ20 ఈ సిరీస్ మొదలవుతుంది.

కెర్ ముందున్న సవాళ్లు

- 2026లో ఇంగ్లండ్‌లో ౨20 ప్రపంచకప్ నిలబెట్టుకోవడం.
- 2027లో శ్రీలంకలో ×జజ ౨20 ఛాంపియన్స్ ట్రోఫీ.
- 2028లో లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్, ౨20 ప్రపంచకప్.

# స్పోర్ట్స్

## సూపర్ 8లోకి ఇంగ్లండ్.. ఇటలీపై 24 రన్స్ తేడాతో గెలుపు




**కోల్‌కతా:** టీ20 వరల్డ్‌కప్‌లో ఇవాళ ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 24 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో ఆ జట్టు గ్రూపు సీ నుంచి సూపర్ 8లోకి వెళ్లింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 202 రన్స్ స్కోరు చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇటలీ 178 రన్స్ చేసి ఆలౌటైంది. ఇటలీ ప్లేయర్ బెన్ మానెంటి 25 బంతుల్లో 60 రన్స్ చేసి కాసేపు దడపుట్టించాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. జస్టిస్ మోస్కా 34 బంతుల్లో 43 రన్స్, గ్రాంట్ స్టీవార్ట్ 23 బంతుల్లో 45 రన్స్ చేశారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో విల్ జాక్స్ శరవేగంగా హాఫ్ సెంచరీ కొట్టాడు. కేవలం 22 బంతుల్లో అతను 53 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. ఇంగ్లండ్ బ్యాటర్లలో ఫిల్ సాల్ట్ 28, జాకబ్ బేతల్ 23, టామ్ బాంటన్ 30 రన్స్ స్కోరు చేశారు.

## భారత్ చేతిలో ఓడినా.. చరిత్ర సృష్టించిన పాక్




టీమిండియా చేతిలో ఓడినా పాకిస్తాన్ సరికొత్త చరిత్ర సృష్టించింది. టీ20 ప్రపంచకప్ టోర్నీలో రెండుసార్లు 18 ఓవర్లపాటు స్పిన్ బౌలింగ్‌నే ప్రయోగించిన తొలి జట్టుగా నిలిచింది. టీ20 వరల్డ్‌కప్-2026 టోర్నీలో భాగంగా కొలంబో వేదికగా పాకిస్తాన్ ఆదివారం టీమిండియాతో తలపడిన విషయం తెలిసిందే. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న పాక్.. తమ స్పిన్ దళంపైనే ఎక్కువగా ఆధారపడింది. స్పెషలిస్టు స్పిన్నర్లలో ఉస్మాన్ తారిఖ్ నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసి 24 రన్స్ ఇచ్చి ఒక వికెట్ తీయగా.. అబ్రార్ అహ్మద్ మూడు ఓవర్లు వేసి 38 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇక బ్యాటింగ్ ఆల్‌రౌండర్లు సల్మాన్ ఆఘా రెండు ఓవర్లు వేసి 10 పరుగులిచ్చి ఒక వికెట్ తీయగా.. నాలుగు ఓవర్ల కోటాలో సయీమ్ ఆయుబ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. మరోవైపు షాదాబ్ ఖాన్ ఒక ఓవర్ వేసి 17 రన్స్, మొహమ్మద్ నవాజ్ 4 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. ఇలా నిర్ణీత 20 ఓవర్లలో 18 ఓవర్లు పాక్ స్పిన్నర్లే వేయగా.. ఏకైక పేసర్ షాహిన్ అఫ్రిది రెండు ఓవర్లు వేసి ఏకంగా 31 పరుగులు సమర్పించుకుని ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. కాగా పాక్ ఇలా స్పిన్ దళాన్నే నమ్ముకోవడం ఇదే తొలిసారి కాదు. 2012 టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో ఆస్ట్రేలియా మీద కూడా ఇదే తరహాలో ఇదే వేదికపై స్పిన్ అస్త్రాన్ని ప్రయోగించింది పాక్.

తద్వారా పొట్టి వరల్డ్‌కప్ ఈవెంట్లో అత్యధికంగా రెండుసార్లు 18 ఓవర్లు స్పిన్ వేయించిన తొలి జట్టు పాకిస్తాన్ నిలిచింది. కాగా కొలంబో పిచ్ స్పిన్‌కు అనుకూలం అన్న సంగతి తెలిసిందే. ఇక భారత్‌తో మ్యాచ్‌లో పాక్ 61 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాక్ ప్రధానంగా స్పిన్‌ను నమ్ముకుంటే.. టీమిండియా పేసర్లకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. భారత పేసర్లలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మూడు ఓవర్లు వేసి కేవలం 16 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రెండు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చాడు. ఇక స్పిన్నర్లలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ నాలుగు ఓవర్లు వేసి రెండు వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి మూడు ఓవర్లలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ మూడు ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టగా.. పార్ట్‌టైమ్ స్పిన్నర్లు తిలక్ వర్మ రెండు ఓవర్లు వేసి ఒక వికెట్ తీయగా.. రింకూ సింగ్ ఒక ఓవర్లో 9 పరుగులు సమర్పించుకున్నాడు.



# 24 గంటలు కనిపించడం ఇష్టం లేదు

కొంతమంది సెలబ్రిటీలు ఎప్పుడూ వార్తల్లో ఉండాలనుకుంటారు. ఏదో ఒకరకంగా తమ గురించే మాట్లాడుకోవాలని, అందరి నోళ్లలో నానుతూ ఉండాలని తహతహలాడతారు.అలా పబ్లిసిటీ కోసం పీఆర్ టీమ్‌లను పెట్టుకుంటారు. కానీ తనకు అలాంటివేవీ ఇష్టం లేదని, పీఆర్ టీమ్ అసలే లేదని చెప్తోంది హీరోయిన్ శోభిత ధూళిపాళ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శోభిత మాట్లాడుతూ.. గతంలో నేను పీఆర్ ఏజెన్సీలతో పని చేశాను. కానీ, నా వ్యక్తిత్వానికి ఆ పద్ధతులు సెట్ అవవు అని అర్థమైంది. 24 గంటలు అందరికీ కనిపించాలి, అందరూ నాకోసం మాట్లాడుకోవాలి అని నేను అనుకోవడం లేదు. అది నాకు ఏమాత్రం ఉపయోగపడదు, దానిపై నాకు ఆసక్తి అసలే లేదు. నాకు పీఆర్ లేదు, కానీ కొందరికి అది బానే పని చేస్తుంది. నేను సినీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి రాలేదు, నాది ముంబై కూడా కాదు. వైజాగ్ నుంచి వచ్చి ఇండస్ట్రీలో అడుగుపెట్టిన నేను ఒక్కొక్కటిగా నేర్చుకుంటూ ముందుకు సాగాను. నాకు ఏం కావాలి? ఏం వద్దనే విషయాలపై క్లారిటీ ఉంది. రూల్స్‌తో సంబంధం లేకుండా నా దారిలో వెళ్లడమే నాకిష్టం. జనాలకు ఏదిష్టం, వాళ్లేం కోరుకుంటున్నారు? అనేది నాకు తెలియదు. కానీ నా గురించి నాకు బాగా తెలుసు అని చెప్పుకొచ్చింది. శోభిత ధూళిపాళ తెలుగమ్మాయే అయినప్పటికీ బాలీవుడ్‌లో ఎక్కువ పాపులర్ అయింది. గూఢచారి, మేజర్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు సైతం దగ్గరైంది. ఇటీవలే చీకటిలో సినిమాతో మరోసారి అలరించింది



## ఆ వీడియో నా జీవితాన్నే మార్చేసింది

సినిమా ఇండస్ట్రీలోకి కొంతమంది కుటుంబ అంగీకారంతో వస్తే, మరి కొంతమంది మాత్రం సినిమాపై ప్యాషన్ ఉండి, కుటుంబం దానిని వ్యతిరేకించిన వారి నుండి దూరమై పరిశ్రమలోకి వస్తుంటారు. కుటుంబానికి ఇష్టం లేకపోయినా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ప్రస్తుతం తనకంటూ ఒక గుర్తింపు ఏర్పరచుకున్న ముద్దుగుమ్మలలో ఇనయా సుల్తానా ఒకరు. ఈ బ్యూటీ తెలుగు బిగ్ బాస్ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసింది. దీని ద్వారా ఈ నటి బుల్లితెర ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఆ తర్వాత ఈమె పలు టీవీ షోలలో కూడా పార్టిసిపేట్ చేసింది. అలాగే కొన్ని సినిమాల్లో కూడా నటించింది. తాజాగా ఇనయా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈ నటి తనకు ఒక వీడియో ద్వారా అనేక కష్టాలు ఎదురయ్యాయని, ఆఖరికి దానివల్ల కుటుంబం మొత్తానికే దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేసింది. తాజాగా ఇనయా సుల్తానా మాట్లాడుతూ... "నేను పుట్టినరోజు వేడుకల్లో రామ్ గోపాల్ వర్మ గారితో కలిసి డాన్స్ చేశాను. ఆ వీడియో అంతలా వైరల్ అవుతుందని నేను అనుకోలేదు. తీరా చూస్తే ఆ తర్వాత ఆ వీడియో చాలా వైరల్ గా మారింది. దాని ప్రభావం నాపై చాలా గట్టిగా పడింది. వీడియో వైరల్ అయిన తర్వాత నా కుటుంబం నన్ను దూరం పెట్టింది. ఆ తర్వాత నా కుటుంబం మాత్రమే కాకుండా నా బంధువులు కూడా నన్ను దూరం పెట్టడం మొదలుపెట్టారు" అని ఆమె చెప్పింది.

## ఇప్పటికి 2000 ఫోక్ సాంగ్స్ చేశాను

ఫోక్ సాంగ్స్ తో మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో జాను లిరి ఒకరు. ఈమె చాలా సంవత్సరాల నుండి ఫోక్ సాంగ్స్ లో నటిస్తూ వస్తుంది. ప్రైవేట్ సాంగ్స్ తో మంచి క్రేజ్ను సంపాదించుకున్న ఈమె ప్రస్తుతం వరుస పెట్టి ఫోక్ సాంగ్స్ చేయడమే కాకుండా టీవీ షోలలో కూడా పాల్గొంటుంది. టీవీ షోల ద్వారా ఈమె తన పాపులారిటీని మరింతగా పెంచుకుంది. అలాగే టెలివిజన్ షోల ద్వారా ఈమె బుల్లితెర అభిమానులను కూడా సంపాదించుకుంది.తాజాగా జాను ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఆమె తనకు సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను తెలియజేసింది. తాజాగా జాను మాట్లాడుతూ... నేను చాలా కాలం నుండి ప్రైవేట్ సాంగ్స్ చేస్తున్నాను. ఇప్పటివరకు నేను దాదాపు 2000 వరకు ఫోక్ సాంగ్స్ చేశాను. కొత్తగా కెరియర్ ప్రారంభించిన సమయంలో ఈవెంట్ కు వెళ్ళినట్లయితే ఒక్కో ఈవెంట్ కు 1000 లేదా 1500 రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఒక్కో సాంగ్ కి 20,000 నుండి 50 వేల వరకు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించింది. ఈ మధ్యకాలంలో అనేకమంది ఫోక్ డాన్సర్స్ సోషల్ మీడియా ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకుంటున్నారు. చాలామందితో పోలిస్తే జాను ఫోక్ డాన్సర్ల విషయంలో చాలా ముందు వరుసలో ఉంది. ఈమె సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్గా ఉంటూ వస్తుంది. సోషల్ మీడియాలో కూడా జానుకి చాలామంది ఫాలోవర్స్ ఉన్నారు.





# కోట్లు ఖర్చుపెట్టినా నాకు ఇంత పబ్లిసిటీ వచ్చేది కాదు

టాలీవుడ్ 'సీతమ్మ'గా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాల్ ఠాకూర్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. తనపై వస్తున్న పెళ్లి పుకార్లకు మృణాల్ ఇచ్చిన అదిరిపోయే కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా సెలబ్రిటీలపై పుకార్లు వస్తే వారు అసహనం వ్యక్తం చేస్తారు, కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం చాలా వెరైటీగా స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. గత కొన్ని రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌తో మృణాల్ ప్రేమలో ఉందని, త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారమవుతున్నాయి. ఈ పుకార్లపై మృణాల్ ఇప్పటికే స్పందించినప్పటికీ పుకార్లకు చెక్ పడటం లేదు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ మరోసారి తన వ్యక్తిగత జీవితంపై పుకార్లు సృష్టిస్తూ ట్రోల్ చేస్తున్న వారికి అదిరిపోయే కౌంటర్ ఇచ్చింది. తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాల గురించి మృణాల్ మాట్లాడుతూ.. 'నా గురించి జరుగుతున్న ఈ ప్రచారం చూసి నేను అస్సలు విసుగు పడటం లేదు. నిజానికి నేను కోట్లు ఖర్చు పెట్టి ఒక పీఆర్ టీమ్‌ను పెట్టుకున్నా నాకు ఇంత పబ్లిసిటీ వచ్చేది కాదు. అందుకే నా గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తున్న వారందరికీ పెద్ద థ్యాంక్స్ చెబుతున్నాను" అని సెటైరికల్‌గా సమాధానమిచ్చింది. పుకార్లు సృష్టించే వారికే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లుగా ఆమె చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి గురించి ఇంట్లో ఒత్తిడి ఉందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. "మా కుటుంబ సభ్యులు కూడా నన్ను నిత్యం పెళ్లి చేసుకోమని, లైఫ్‌లో సెటిల్ అవ్వమని అడుగుతుంటారు. కానీ ఒక నటిగా కెరీర్‌ను బ్యాలెన్స్ చేయడం ఎంత కష్టమో వారికి తెలుసు. ముఖ్యంగా సౌత్ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో నటించడం మామూలు విషయం కాదు.



## విశ్వక్ సేన్‌కి దెబ్బ మీద దెబ్బ.. అసలేమైంది?

గత కొన్నేళ్లుగా చూసుకుంటే తెలుగు మిడ్ రేంజ్ హీరోలకు ఎప్పటికప్పుడు డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ప్రేక్షకుల పల్స్ వీళ్లు అర్థం చేసుకోలేకపోతున్నారా? సరైన స్టోరీలని ఎంపిక చేసుకోలేకపోతున్నారా? తెలియట్లేదు గానీ చేసిన సినిమాలు చేసినట్లు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలవుతున్నాయి. ఒకవేళ సక్సెస్ అయినా సరే కలెక్షన్స్ పెద్దగా రావడం లేదు. దీనికి లేటెస్ట్ ఉదాహరణ విశ్వక్ సేన్. వరసపెట్టి మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఇంతకీ తప్పు ఎక్కడ జరుగుతోంది? 'ఈ నగరానికి ఏమైంది?', 'ఫలక్‌నుమా దాస్', 'హిట్' లాంటి సినిమాలతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న విశ్వక్ సేన్.. తర్వాత చేసిన 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో నటుడిగా ఆకట్టుకున్నాడు. కానీ గత రెండు మూడేళ్లుగా చూసుకుంటే కెరీర్ ఏ మాత్రం ఆశజనకంగా లేదు. 2024లో ఏకంగా మూడు చిత్రాలతో వస్తే.. వాటిలో 'గామి' ప్రయోగాత్మక చిత్రం కావడంతో జనాలకు సరిగా రీచ్ కాలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఓ మాదిరి రెస్పాన్స్ అందుకుంటే.. 'మెకానిక్ రాకీ' ఘోరంగా దెబ్బతింది. గతేడాది ఇదే టైంకి వచ్చిన 'లైలా' అయితే అల్ట్రా డిజాస్టర్. దీంతో ఏడాది గ్యాప్ తీసుకుని 'జాతిరత్నాలు' దర్శకుడు అనుదీప్‌తో కలిసి 'ఫంకీ' చేశాడు. ఇదీ ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలైంది. ఒకప్పటితో పోలిస్తే విశ్వక్ సేన్ యాటిట్యూడ్ ఎలా తగ్గిపోయిందో.. బాక్సాఫీస్ దగ్గర అతడి సినిమాలకు ఓపెనింగ్ కలెక్షన్స్ కూడా అలానే తగ్గిపోతూ వస్తున్నాయి. ఓ రకంగా చూస్తే ఇది డేంజర్ బెల్స్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఇతడి చేతిలో 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్, దర్శకుడిగా చేస్తున్న 'కల్ట్' ఉన్నాయి. ఈ రెండింటితోనైనా విశ్వక్.. బలమైన కంబ్యాక్ ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోవడం గ్యారంటీ. విశ్వక్ సేన్ మాత్రమే కాదు టాలీవుడ్‌లో చాలామంది మిడ్ రేంజ్ హీరోల కెరీర్ దాదాపు ఇలానే ఉంది. గోపీచంద్, రవితేజ లాంటి హీరోల మార్కెట్ ఇప్పటికే చాలా పడిపోయింది. వీళ్లు సినిమాలైతే చేస్తున్నారు గానీ అటు కంటెంట్ పరంగా ఇటు మార్కెట్ పరంగా రెండూ వర్కౌట్ కావట్లేదు. వసూళ్లు కూడా పెద్దగా రావట్లేదు. సాయిధరమ్ తేజ్, సుధీర్ బాబు, శర్వానంద్, అల్లరి నరేశ్, నితిన్, వరుణ్ తేజ్, రామ్ పోతినేని లాంటి హీరోల పరిస్థితీ దాదాపు ఇంతే. పైన చెప్పిన హీరోలు.. తాము అసలు ఎలాంటి సినిమాలు చేస్తే ప్రేక్షకులు చూస్తారో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. అప్పుడో ఇప్పుడో అన్నట్లు వస్తున్నారు. కానీ సక్సెస్ అందుకోలేకపోతున్నారు. వీళ్లు కాకుండా ఉన్న మిగతా మిడ్, చిన్న రేంజ్ హీరోల పరిస్థితి అయితే అంతకంటే దారుణంగా ఉంది. ఇవన్నీ చూస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఇంకెంత ఘోరంగా ఉండబోతుందో ఏంటో అనిపిస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,